
TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
శుక్రవారం జూలై 12,2024

## నేడు అనంత్ అంబానీ-రాధికల వివాహం




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం జూలై 12,2024పేజీలు :8 వెల :రూ 6/-




# ఆదాయం అదరాలి !

### మద్యం తయారీ, విక్రయాలపై నిఘా పెంచాలి
### జీఎస్టీ వసూలులో నిక్కచ్చిగా వ్యవహరించాలి
### అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
### కీలక శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష

## పన్నుల ఎగవేత అరికట్టాలి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024-25)లో ప్రతి శాఖ ఆదాయం సాధించి తీరాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చే వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ల శాఖల పనితీరుపై గురువారం తన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. లక్ష్యం మేరకు ఆదాయం ఆర్జించాలంటే శాఖలవారీగా సంస్కరణలు, కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యంపై వసూలవుతున్న ఎక్సైజ్ సుంకం స్థాయిలో వ్యాట్ ఎందుకు రావడం లేదని ఆరా తీశారు. మద్యం తయారీ కేంద్రాలు, నిల్వ గోదాములు, తరలించే వాహనాలు, విక్రయ దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.. పన్ను ఎగవేతలను అరికట్టాలని నిర్దేశించారు. పన్ను చెల్లించకుండా మద్యం విక్రయాలు సాగించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాణిజ్య పన్నులశాఖలో అవసరమైతే సర్కిళ్లను పెంచాలని, సిబ్బందిని పక్కాగా నియమించాలని.. తనిఖీల ద్వారా ఆదాయం పెంచడానికి గట్టి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి విభాగం నెలవారీగా లక్ష్యాలను తయారు చేసుకుని, పురోగతిని సమీక్షించుకోవాలన్నారు. గత ఏప్రిల్ నుంచి జూన్ వరకూ వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదన్నారు. ఇకపై ప్రతి నెలా మొదటివారంలో ఆదాయ లక్ష్యాలపై సమీక్షిస్తానని సీఎం చెప్పారు. ప్రతి శుక్రవారం వివరాలు 2 పేజీలో

# ఇద్దరూ వద్దు!



## అమెరికాలో బైడెన్, ట్రంప్‌లపై వ్యతిరేకత

### తొలిసారిగా అధ్యక్ష అభ్యర్థుల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న అగ్రరాజ్యం
### బైడెన్ అయితే గెలుపు కష్టమేనన్న నిధుల సేకరణ కర్త క్లూనీ

**అక్షర విజేత హైదరాబాద్**
వాషింగ్టన్: గతంలో ఎన్నడూ లేనంతగా అధ్యక్ష అభ్యర్థుల సంక్షోభాన్ని అమెరికా ఎదుర్కొంటోంది. ప్రస్తుతం పోటీలో ఉన్న డెమోక్రటిక్ అభ్యర్థి జో బైడెన్, రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌లపై ఓటర్లు పెదవి విరుస్తున్నారు. ట్రంప్ కంటే బైడెన్‌పై ఈ వ్యతిరేకత కాస్త ఎక్కువగా ఉంది. హాలీవుడ్‌లో బైడెన్‌కు నిధులను సేకరించే నటుడు, దర్శకుడు జార్జ్ క్లూనీ సైతం తీవ్రంగా స్పందించారు. ఆయనైతే డెమోక్రాట్ల గెలుపు కష్టమేనని స్పష్టం చేశారు. మరోవైపు భారత సంతతి అమెరికన్లలోనూ బైడెన్‌పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సరిగా నడిపేవారు కావాలి దేశాన్ని సరిగా నడిపేవారు కావాలని, అనారోగ్య సమస్యలతో ఉన్నవారు కాదని సగటు అమెరికన్లు కోరుకుంటున్నారు. ప్రస్తుతమున్న ఇద్దరు అభ్యర్థులూ వైదొలిగితే మంచిదని అభిప్రాయపడుతున్నారు. రాజకీయంగా పోటాపోటీగా ఉండే మిషిగన్, పెన్సిల్వేనియా, నెవడా రాష్ట్రాల్లో బైడెన్‌పై వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోంది. డెమోక్రాట్లు తప్పనిసరై బైడెన్‌కే ఓటేస్తామని చెబుతున్నా.. అభ్యర్థిపై నిరాసక్తత కారణంగా చాలా మంది ఓటింగ్‌కు దూరంగా ఉండే అవకాశముందని అంటున్నారు. దీనివల్ల ట్రంప్ లాభపడటంతోపాటు సెనెట్, ప్రతినిధుల సభలో ఓడిపోయే అవకాశం లేకపోలేదని వారు ఆందోళన చెందుతున్నారు. ఆఫ్రో అమెరికన్ల మద్దతు బైడెన్‌కే ఉన్నా.. ఆయన సమర్థతపైనే వారి ఆందోళన అంతా. ధరల పెరుగుదలను కట్టడి చేయగలిగే నేత కావాలన్నది వారి ఆకాంక్షగా ఉంది. అయితే ట్రంప్ మళ్లీ అధికారంలోకి వస్తే తమకు ఇబ్బందులు తప్పవన్నవారు.. వివరాలు 2 పేజీలో

# భాజపాతో భారాస కుమ్మక్కయింది

### గులాబీ పార్టీ ఓట్లన్నీ కమలదళానికి వేయించారు
### అందుకే కాంగ్రెస్‌కు సీట్లు తగ్గాయి
### కురియన్ కమిటీకి ఎంపీలు, ఓడిన అభ్యర్థుల ఏకరవు



**అక్షర విజేత హైదరాబాద్**
లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌ను ఓడించాలనే లక్ష్యంతో పోలింగ్‌కు ముందే భాజపాతో భారాస కుమ్మక్కైందని హస్తం పార్టీ ఎంపీలు, ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులు, ఇతర నేతలు పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం సీనియర్ నేత పీజే కురియన్ నేతృత్వంలో నియమించిన నిజనిర్ధారణ కమిటీ గురువారం గాంధీభవన్‌లో రాష్ట్ర నేతలతో సమావేశమైంది. లోక్‌సభ నియోజకవర్గాలవారీగా గెలిచిన ఎంపీలు, ఓడిన అభ్యర్థులతో కమిటీ సభ్యులు కురియన్, రకీబుల్ హుస్సేన్ మాట్లాడి వివరాలు సేకరించారు.సికింద్రాబాద్‌లో పోటీ చేసి ఓడిపోయిన దానం నాగేందర్‌తో ప్రారంభించి... రాత్రి వరకు పలువురు నేతలతో మాట్లాడారు. ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి రోహిత్ చౌధరి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, పీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ, మాజీ ఎంపీ వీహెచ్ తదితరులు కూడా కమిటీని కలిశారు. రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ స్థానాలకు నల్గొండ, పెద్దపల్లిల్లో ఎంపీలుగా గెలిచిన రఘువీర్, వంశీకృష్ణ మినహా మిగిలిన అన్ని స్థానాల్లో పోటీచేసిన పార్టీ అభ్యర్థులు కమిటీకి వివరణ ఇచ్చారు. అనంతరం సీఎం, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కమిటీ సభ్యులు కురియన్, రకీబుల్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేం నరేందర్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్, రోహిత్ చౌధరి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తెలంగాణ ఫుడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎం.ఎ. ఫహీం ఉన్నారు. శుక్రవారం(నేడు) కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో, శనివారం డీసీసీ అధ్యక్షుల అభిప్రాయాలను కమిటీ సేకరించనుంది.

నిజనిర్ధారణ కమిటీ సభ్యులు రకిబుల్ హుస్సేన్, పీజే కురియన్‌లను సత్కరిస్తున్న సీఎం, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి. చిత్రంలో వేం నరేందర్‌రెడ్డి, రోహిత్ చౌధరి, హర్కర వేణుగోపాల్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఫహీం

**పొరపాట్లను కమిటీకి చెప్పా: దానం**
గెలుపోటములతో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ నిజనిర్ధారణ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం శుభ పరిణామమని ఎమ్మెల్యే, సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ తెలిపారు. కమిటీతో మాట్లాడిన అనంతరం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. 'ఎన్నికల్లో కొన్ని పొరపాట్లు జరిగాయి. వాటిని కమిటీ సభ్యులకు వివరించాను' అని తెలిపారు.

**భారాస సరైన అభ్యర్థులను పెట్టలేదు: చామల**
'అసెంబ్లీ ఎన్నికల్లో భారాస, కాంగ్రెస్‌ల మధ్య ప్రధాన పోటీ జరిగింది. అయితే, లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. కాంగ్రెస్, భాజపాల మధ్యే పోటీ జరిగింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దెబ్బతీయాలనే ఏకైక లక్ష్యంతోనే భాజపాతో భారాస అవగాహన కుదుర్చుకుంది. సరైన వివరాలు 2 పేజీలో

# కత్తి దూసిన ప్రేమోన్మాదం

### తనను కాదని మరొకరితో వివాహం చేస్తున్నారని యువకుడి ఆగ్రహం
### వేట కొడవలితో యువతి తల్లిదండ్రులపై దాడి.. ఇద్దరూ మృతి
### ఆమెకు, సోదరుడికి తీవ్ర గాయాలు



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
తాను ప్రేమ వివాహం చేసుకుని.. అనంతరం పెద్ద మనుషుల సమక్షంలో విడిపోయిన యువతికి పెళ్లి సంబంధాలు చూస్తున్నారనే కోపంతో ఓ వ్యక్తి ఉన్మాదిగా మారి ఘాతుకానికి తెగబడ్డాడు. ఆమె కుటుంబంపై దాడి చేశాడు. యువతి తల్లిదండ్రులను నరికి హతమార్చాడు. అడ్డువచ్చిన యువతి, ఆమె సోదరుడిపై కూడా దాడి చేయడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పదహారు చింతల్‌తండాలో ఈ దారుణం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి యువతి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బానోతు శ్రీనివాస్ (45), సుగుణ (40) దంపతులు గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి కుమార్తె దీపిక (21), కుమారుడు మదన్‌లాల్ ఉన్నారు. దీపిక హనుమకొండలో డిగ్రీ చదువుతున్నారు. ఆమె చెన్నారావుపేట మండలం అమీనాబాద్‌లో ఇంటర్ చదువుతున్న రోజుల్లో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మేకల నాగరాజు అలియాస్ బన్నీతో పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారడంతో గత ఏడాది నవంబరులో వివరాలు 2 పేజీలో



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



అక్షర విజేత
శుక్రవారం జులై12,2024

# భాజపాతో భారాస కుమ్మక్కయింది

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

మొదటి పేజీ తరువాయి

పొరపాట్లను కమిటీకి చెప్పా: దానం

గెలుపోటములతో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ నిజనిర్ధారణ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం శుభ పరిణామమని ఎమ్మెల్యే, సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ తెలిపారు. కమిటీతో మాట్లాడిన అనంతరం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. 'ఎన్నికల్లో కొన్ని పొరపాట్లు జరిగాయి. వాటిని కమిటీ సభ్యులకు వివరించాను' అని తెలిపారు.

భారాస సరైన అభ్యర్థులను పెట్టలేదు: చామల

'అసెంబ్లీ ఎన్నికల్లో భారాస, కాంగ్రెస్‌ల మధ్య ప్రధాన పోటీ జరిగింది. అయితే, లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. కాంగ్రెస్, భాజపాల మధ్యే పోటీ జరిగింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దెబ్బతీయాలనే ఏకైక లక్ష్యంతోనే భాజపాతో భారాస అవగాహన కుదుర్చుకుంది. సరైన అభ్యర్థులను పోటీలో పెట్టకుండా భాజపాకు సహకరించింది. కాంగ్రెస్‌కు 12-13 సీట్లు వచ్చేవి. భాజపాకు భారాస సహకరించడం వల్లే 8 స్థానాలకు పడిపోయింది. ఈ అంశాన్ని కమిటీకి తెలిపాను' అని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విలేకరులకు వివరించారు.

ఓ సెగ్మెంట్‌లో పార్టీ బలహీనంగా ఉందని చెప్పా: కావ్య

'వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో వచ్చిన ఫలితాల గురించి కమిటీ సభ్యులు ఆరా తీశారు. పార్టీ ఎక్కడ బలంగా ఉంది, ఎక్కడ బలహీనంగా ఉందని అడిగారు. ఓ అసెంబ్లీ సెగ్మెంట్‌లో బలహీనంగా ఉందని చెప్పాను. భాజపా, భారాసలు ముందుగానే లోపాయికారీ ఒప్పందం చేసుకున్నాయని చెప్పాను' అని వరంగల్ ఎంపీ కడియం కావ్య తెలిపారు. 'హైదరాబాద్‌లో భాజపాకు ఓటింగ్ ఎక్కువగా జరిగిందని కమిటీకి తెలిపాను. నేను ఎన్నికలకు ముందే భారాస నుంచి వచ్చినప్పటికీ అందరూ సహకరించారని చెప్పాను' అని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి వెల్లడించారు. బడుగువర్గాల ప్రజలు ఆదరించడం వల్ల తాను నెగ్గానని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, భారాస తన ఓట్లను భాజపాకు వేయించడం వల్లే ఓడిపోయానని నిజామాబాద్ అభ్యర్థి టి.జీవన్‌రెడ్డి కమిటీకి తెలిపారు.మాజీ ఎంపీ వీహెచ్ మాట్లాడుతూ.. 'టికెట్ కేటాయింపులో నాకు రెండుసార్లు అన్యాయం జరిగిందని చెప్పాను. సికింద్రాబాద్‌లో టికెట్ ఇస్తే గెలిచేవాడినని, నేను ప్రచారం చేసిన ప్రాంతంలో కాంగ్రెస్‌కు మెజారిటీ వచ్చిందని కమిటీ సభ్యుల దృష్టికి తీసుకెళ్లాను' అని పేర్కొన్నారు.

# కత్తి దూసిన ప్రేమోన్మాదం

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

మొదటి పేజీ తరువాయి

తాను ప్రేమ వివాహం చేసుకుని.. అనంతరం పెద్ద మనుషుల సమక్షంలో విడిపోయిన యువతికి పెళ్లి సంబంధాలు చూస్తున్నారనే కోపంతో ఓ వ్యక్తి ఉన్మాదిగా మారి ఘాతుకానికి తెగబడ్డాడు. ఆమె కుటుంబంపై దాడి చేశాడు. యువతి తల్లిదండ్రులను నరికి హతమార్చాడు. అడ్డువచ్చిన యువతి, ఆమె సోదరుడిపై కూడా దాడి చేయడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పదహారు చింతల్‌తండాలో ఈ దారుణం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి యువతి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బానోతు శ్రీనివాస్ (45), సుగుణ (40) దంపతులు గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి కుమార్తె దీపిక (21), కుమారుడు మదన్‌లాల్ ఉన్నారు. దీపిక హనుమకొండలో డిగ్రీ చదువుతున్నారు. ఆమె చెన్నారావుపేట మండలం అమీనాబాద్‌లో ఇంటర్ చదువుతున్న రోజుల్లో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మేకల నాగరాజు అలియాస్ బన్నీతో పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారడంతో గత ఏడాది నవంబరులో హైదరాబాద్ వెళ్లి రహస్యంగా పెళ్లి చేసుకున్నారు. అప్పట్లో తమ కుమార్తె కనిపించడం లేదంటూ దీపిక తల్లిదండ్రులు హనుమకొండలోని సుబేదారి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. విచారణలో వారిద్దరూ వివాహం చేసుకున్నట్లు తెలుసుకుని పోలీసులు తల్లిదండ్రులు సమాచారం అందించారు. అనంతరం తమ కుమార్తెకు కౌన్సెలింగ్ ఇప్పించాల్సిందిగా కోరుతూ తిరిగి ఈ ఏడాది జనవరిలో దీపిక తల్లిదండ్రులు చెన్నారావుపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు నాగరాజు, దీపికలను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ చేశారు. శ్రీనివాస్, సుగుణ దంపతులు దీపికకు నచ్చజెప్పడంతో వారితో కలిసి ఇంటికి వచ్చేందుకు ఆమె అంగీకరించింది. ఈ మేరకు గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టించి.. నాగరాజు, దీపికలు విడిపోతున్నట్లుగా ఒప్పంద పత్రాలు రాసుకున్నారు. అప్పటి నుంచి ఆమె తల్లిదండ్రులతో కలిసి జీవిస్తోంది. నాగరాజు కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నాడు. రెండు నెలల క్రితం గుండెంగకు వచ్చిన నాగరాజు అమ్మమ్మ ఇంట్లో ఉంటూ ఆటో నడుపుతున్నాడు. ఈ క్రమంలో దీపికకు ఆమె తల్లిదండ్రులు మరో పెళ్లి సంబంధం చూస్తున్నట్లు అతనికి తెలిసింది. దీంతో అతను గురువారం తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో వేట కొడవలి తీసుకొని యువతి ఇంటికి వెళ్లాడు. బయట నిద్రిస్తున్న శ్రీనివాస్, సుగుణలపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. తల్లిదండ్రుల కేకలు విని బయటకు వచ్చిన దీపిక, మదన్‌లాల్‌లపై కూడా దాడి చేశాడు. అనంతరం నాగరాజు అక్కడి నుంచి పారిపోయాడు. సుగుణ అక్కడికక్కడే మృతి చెందగా, శ్రీనివాస్ నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీపిక, మదన్‌లాల్‌లు హనుమకొండలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. డీసీపీ రవీందర్, ఏసీపీ కిరణ్‌కుమార్ గురువారం ఉదయం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సీఐ చంద్రమోహన్, ఎస్సై అరుణ్ గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. దీపిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. కాగా నిందితుడు నాగరాజును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం నర్సంపేట ప్రధాన కూడలిలో మృతుల బంధువులు, తండావాసులు, గిరిజన సంఘాల నాయకులు పెద్దఎత్తున ధర్నా చేపట్టారు.

# అనంత్ అంబానీ-రాధికల వివాహం నేడు

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

మొదటి పేజీ తరువాయి




ముంబయి: ప్రపంచ కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, ఫార్మా దిగ్గజం వీరేన్ మర్చంట్ కుమార్తె రాధికా మర్చంట్‌ల వివాహ మహోత్సవం శుక్రవారం అట్టహాసంగా జరగనుంది. ముంబయిలోని జియో వరల్డ్ సెంటర్‌లో నిర్వహించనున్న వివాహ వేడుకలో అనంత్ అంబానీ-రాధికా మర్చంట్ ఒకటి కానున్నారు. ఈ వేడుకకు దేశదేశాల నుంచి ప్రముఖ నటీనటులు, రాజకీయ నేతలు, పారిశ్రామికవేత్తలు అతిథులుగా వస్తున్నారు. హాలీవుడ్ తారలు కిమ్ కర్దాషియన్, ఖ్లో కర్దాషియన్, ప్రియాంకా చోప్రా-నిక్ జొనాస్ దంపతులు, బాక్సర్ మైక్ టైసన్, బాలీవుడ్ తారలు అమితాబ్ బచ్చన్, ఆమీర్ ఖాన్, ఐశ్వర్యా రాయ్-అభిషేక్ బచ్చన్, జాన్వీ కపూర్, సారా అలీఖాన్ తదితరులు హాజరుకానున్నట్లు సమాచారం. వీరితోపాటు బ్రిటన్ మాజీ ప్రధానులు టోనీ బ్లెయిర్, బోరిస్ జాన్సన్, అమెరికా విదేశాంగ శాఖ మాజీ మంత్రి జాన్ కెర్రీ, స్వీడన్ మాజీ ప్రధాని కార్ల్ బిల్ట్, కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్, టాంజానియా అధ్యక్షురాలు సామి సులుహు హస్సన్, ఐఓసీ ఉపాధ్యక్షుడు జాన్ ఆంటోనియో, ఫిఫా అధ్యక్షుడు గియన్ని ఇన్‌ఫాంటినో వంటి ప్రముఖులు రానున్నట్లు తెలుస్తోంది. వ్యాపార రంగం నుంచి అదానీ సంస్థ ఛైర్మన్ గౌతమ్ అదానీ, హెచ్‌ఎస్‌బీసీ హోల్డింగ్స్ ఛైర్మన్ మార్క్ టకర్, సౌదీ ఆరామ్‌కో సీఈవో అమిన్ నాస్సర్, మోర్గాన్‌స్టాన్లీ ఎండీ మైఖెల్ గ్రిమ్స్, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, ముబాదలా ఎండీ ఖల్దూన్ ఆల్ ముబారక్, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఛైర్మన్ జే లీ, లాక్‌హీడ్ మార్టిన్ సీఈఓ, బీపీ సీఈఓ, ఎరిక్సన్ సీఈఓ, కువైట్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ ఎండీ బదెర్ మొహమ్మద్ అల్‌సయీద్, నోకియా ప్రెసిడెంట్ టామీ ఉయిటో తదితరులు హాజరవుతారని తెలుస్తోంది. శుక్రవారం ముఖ్య ఘట్టమైన 'శుభ్ వివాహ్'తో మొదలయ్యే ఈ వేడుకలు.. 13న 'శుభ్ ఆశీర్వాద్', 14న 'మంగళ్ ఉత్సవ్'తో ముగుస్తాయి.

# రాబడి పెరగాల్సిందే

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

మొదటి పేజీ తరువాయి

మద్యం ఆదాయం ఎందుకు పెరగలేదు..

ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకానెలా టార్గెట్ నిర్దేశించుకొని ఆదాయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. జీఎస్టీ రాబడి పెంచేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని చెప్పారు. ఇందుకు వాణిజ్య పన్నుల శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పక్కాగా ఆడిటింగ్ చేయాలని ఆదేశించారు. జీఎస్టీ చెల్లింపుల విషయంలో ఎవరినీ ఉపేక్షించవద్దని, నిక్కచ్చిగా వసూలు చేయాలని స్పష్టం చేశారు. పెట్రోలు, డీజిల్‌పై ఆదాయం తగ్గిందని, ప్రత్యామ్నాయంగా ఏవియేషన్ ఇంధనంపై పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఎన్నికలప్పుడు మద్యం విక్రయాలు ఎక్కువగా జరిగినప్పటికీ అంతమేరకు ఆదాయం పెరగకపోవటానికి కారణాలను సీఎం ఆరా తీశారు. అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను అరికడితే ఆదాయం పెరిగే అవకాశముందనే అంశంపై సమావేశంలో చర్చ జరిగింది. డిస్టిలరీల నుంచి మద్యం పక్కదారి పట్టకుండా నిఘా పెట్టాలని, అందుకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సీఎం ఆదేశించారు.

రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ఆదాయం పెంచాలి..

రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని సమావేశంలో చర్చ జరిగింది. గత ఆరు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో వాణిజ్య భవన నిర్మాణాలు పెరిగాయని, గృహనిర్మాణాలూ పుంజుకుంటాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్రంలో భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయని, అదేస్థాయిలో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరిగేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇసుక, ఖనిజ వనరుల ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను అరికట్టాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ వాహనాలను ప్రోత్సహించేందుకు పరిమిత కాలం పన్ను సబ్సిడీ అమలైందని, తిరిగి పన్ను వసూలు చేయటం వల్ల వాహనాల అమ్మకాలపై ఏమైనా ప్రభావం పడిందా అనే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. సమావేశంలో తొలుత ఆయా శాఖలు గతేడాది సాధించిన ఆదాయం, ఈ ఏడాది లక్ష్యాలు, సమస్యలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆదాయం పెంపులో ఉన్న అవరోధాలను వివరించారు.

# ఇద్దరూ వద్దు!

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

మొదటి పేజీ తరువాయి

ట్రంప్ వస్తే ఇబ్బందే

ట్రంప్ వస్తే ఇబ్బందేనని చాలా మంది డెమోక్రాట్లు అభిప్రాయపడుతున్నారు. 'ప్రత్యామ్నాయం ఇంకేముంది. బైడెన్ పనితీరు బాగాలేదని చాలా మంది అంటున్నారు సరే.. మనకు వేరే మార్గం లేదు కదా.. గతంలో ట్రంప్ పాలనను చూశాం. మళ్లీ రావాలని కోరుకోవట్లేదు' అని ఆఫ్రో అమెరికన్లలో ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. ఆఫ్రో అమెరికన్లు, యువత ఓటేస్తే బైడెన్ గెలుస్తారని అంటున్నారు. ఆఫ్రో అమెరికన్ల ప్రాబల్యమున్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయం లేకపోవడంవల్లే బైడెన్‌కు ఓటేస్తామనే మాట వినిపిస్తోంది.

నేతల్లోనూ అసంతృప్తి

బైడెన్ అభ్యర్థిత్వం పట్ల డెమోక్రటిక్ నేతల్లోనూ అసంతృప్తి ఉంది. ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ భిన్నంగా స్పందించారు. పోటీలో ఉండాలా.. వద్దా అని నిర్ణయించుకోవాల్సింది బైడెనేనని ఆమె స్పష్టం చేశారు. బైడెన్ వైదొలగాలని వెర్మాంట్ సెనెటర్ పీటర్ వెల్క్ సూచించారు. బైడెన్ అయితే గెలుపు కష్టమేనని డెమోక్రాట్లకు అతి పెద్ద విరాళాల సేకరణ కర్త, నటుడు, దర్శకుడు జార్జ్ క్లూనీ తేల్చి చెప్పారు. ఆయన పోటీ నుంచి వైదొలగాలని సూచించారు.

ఈ అధ్యక్షుడితో మనం నవంబరు ఎన్నికల్లో గెలవబోం. పైగా ప్రతినిధుల సభ, సెనెట్‌లోనూ ఓడిపోబోతున్నాం. ఇది నా ఒక్కడి అభిప్రాయం కాదు. ప్రతి చట్టసభ సభ్యుడు, గవర్నర్లు ఇదే అంటున్నారు. వారందరితో నేను వ్యక్తిగతంగా మాట్లాడాను.. వారందరి అభిప్రాయం ఒక్కటే. బైడెన్ అయితే కష్టమే' అని క్లూనీ పేర్కొన్నారు. ఓటమి హెచ్చరికలను విస్మరిస్తూ పోతే ట్రంప్ రెండోసారి గెలుస్తారని, అది ఊహించుకుంటేనే భయంగా ఉందని అభిప్రాయపడ్డారు. సెనెటర్‌గా, ఉపాధ్యక్షుడిగా, అధ్యక్షుడిగా, ఓ స్నేహితుడిగా బైడెన్‌ను తాను ఎంతో ప్రేమిస్తానని, ఆయన వ్యక్తిత్వం, విలువలను గౌరవిస్తానని పేర్కొన్నారు.

సర్వేల్లో ట్రంప్ ఆధిక్యం

రెండు జాతీయ సర్వేల్లో బైడెన్‌పై ట్రంప్ స్వల్ప ఆధిక్యం సాధించారు. సీఎన్ఎన్ కోసం ఎస్-ఎస్ఆర్ఎస్ నిర్వహించిన పోల్‌లో నాలుగింట మూడొంతుల మంది ఓటర్లు, సగం మంది డెమోక్రాట్లు.. బైడెన్ కాకుండా వేరే అభ్యర్థి ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. బైడెన్ మానసిక, శారీరక అనారోగ్య పరిస్థితుల కారణంగా ఆయనకు ఓటేయలేమని చెప్పారు. ప్రతి 10 మంది ఓటర్లలో ఆరుగురు, పావు వంతు మంది డెమోక్రాట్లు బైడెన్‌ను మళ్లీ ఎన్నుకోవడం రిస్కేనని న్యూయార్క్ టైమ్స్, సియానా కళాశాల పోల్‌లో స్పష్టం చేశారు. రెండు సర్వేల్లోనూ బైడెన్ అభ్యర్థిత్వంపై డెమోక్రాట్లు చీలిపోయారు. ట్రంప్ గెలిస్తే కష్టమేనని భావిస్తున్నవారు బైడెన్‌కు తప్పనిసరై ఓటేస్తామన్నారు.

బైడెన్‌తో సంవాదం తర్వాత ట్రంప్‌నకు ఆదరణ మరింత పెరిగిందని 'సిక్కు అమెరికన్స్ ఫర్ ట్రంప్' గ్రూప్ అధినేత జస్దీప్ సింగ్ జస్సీ తెలిపారు. ఎన్నికలు చట్టబద్ధంగా జరిగితే ట్రంప్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రిపబ్లికన్ పార్టీ కోసం సిక్కులతోపాటు ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున విరాళాలు సేకరిస్తున్నారని తెలిపారు. వారంతా ట్రంప్‌తోనే ఉన్నారని పేర్కొన్నారు.

సంపన్నుల కుట్రే ఇది: బైడెన్

జూన్‌లో జరిగిన డిబేట్‌లో విఫలమైన బైడెన్.. తనను తాను సమర్థించుకున్నారు. సొంత పార్టీ నుంచి అసంతృప్తి వ్యక్తమవుతున్నా వైదొలిగేది లేదని చెబుతున్నారు. తనను వద్దంటున్న వారిలో సంపన్నులే ఉంటున్నారని, సామాన్యులు మద్దతుగా నిలుస్తున్నారని అంటున్నారు. బుధవారం అమెరికాలో అతి పెద్ద కార్మిక సంఘాల యూనియన్ అయిన ఏఎఫ్ఎల్-సీఐవో నాయకులతో సమావేశమైన బైడెన్ వారి మద్దతు కోరారు. యూనియన్ అధ్యక్షుడు లిజ్ షూలర్‌తోపాటు కార్మిక నాయకులు పలువురు పాల్గొన్నారు. ఈ యూనియన్‌లో 1.25 కోట్ల మంది సభ్యులున్నారు. నాయకులంతా దాదాపుగా బైడెన్‌కు మద్దతు ప్రకటించారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం జూలై 12,2024

## జర్నలిస్టులపై దాడికి టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) ఖండన

**ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజిల శ్రీనివాస్**

**ప్రధాన కార్యదర్శులు చిర్రా రవి, షఫీ.**

అక్షర విజేత ఖమ్మం టౌన్ :- హైదరాబాద్ లో జర్నలిస్టులపై జరిగిన దాడిని టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్)ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. ఉస్మానియా యూనివర్సిటీలో డిఎస్సి అభ్యర్థులు చేస్తున్న ఆందోళనను విధి నిర్వహణలో భాగంగా కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై పోలీసులు దాడి చేయడం అప్రజాస్వామికమైనది.తాము అధికారంలోకి వస్తే జర్నలిస్టుల ఎడల ప్రజాస్వామ్య స్ఫూర్తితో వ్యవహరిస్తామని పేర్కొన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు సమాధానం చెప్పాలని ఉమ్మడి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది.అలాగే ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓపోలీస్ అధికారి అత్యుత్సాహాన్ని ప్రదర్శించి ఓజర్నలిస్టుపై దాడి చేశారు.జర్నలిస్టులు తమతమ సంస్థలపై దాడి జరిగినప్పుడు మాత్రమే ఎవరికి వారు రోడ్డు మీదకు వస్తున్నారని...అలా కాకుండా ఇలాంటి పాశవిక దాడులను ఐక్యంగా ఎదుర్కొనాలని పిలుపునిచ్చారు.

## పోలీసుల దాడిని నిరసిస్తూ కోర్టు వీధులు బహిష్కరించిన వేములవాడ న్యాయవాదులు



అక్షర విజేత వేములవాడ సిద్ధిపేట జిల్లాకు చెందిన రవికుమార్ అనే న్యాయవాదిపై పోలీసుల దాడిని నిరసిస్తూ వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి ప్రధాన ద్వారం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలను, ఆయాలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బుధవారం మోర్తాడ్ తాసిల్దార్ జి సత్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా మండల అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరంలో కేంద్ర బడ్జెట్లో ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని, ఐసిడిఎస్ రక్షణ, అంగన్వాడీ కార్యకర్తల, ఆయాల కు చట్టబద్ధత కల్పించాలని, రాష్ట్రంలో తమ సమస్యల పరిష్కారం కోసం 24 రోజులపాటు నిరసన సమ్మె కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. దీంతో గత ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తామని గత ప్రభుత్వం ఆమె ఇచ్చిందన్నారు. ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా జూలై 24న , అంగన్వాడి కార్యకర్తలు దేశవ్యాప్తంగా డిమాండ్స్ డే నిరసన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో ఇచ్చిన హామీల మేరకు ప్రస్తుత ప్రభుత్వం హామీలను వెంటనే అమలు చేసి అందించాలన్నారు. వచ్చే బడ్జెట్లో ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలన్నారు, ఐసిడిఎస్ బలోపేతం, నాణ్యమైన ఆహారంతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో బాల్య సంరక్షణ, ప్రీ స్కూల్ విభాగాన్ని బలోపేతం చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను నోడల్ ఏజెన్సీలుగా నియమించి ఈసీసీ ఈ ని అమలు చేయాలని వారు కోరారు. అంగన్వాడి కార్యకర్తలను మూడవ తరగతి, ఆయాలను నాలుగవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగ క్రమ బద్దీకరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న రెగ్యులేషన్, 45వ, ఐఎల్ సి సిఫార్సులను వెంటనే అమలు చేయాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు కనీసం 26 వేల వేతనం, పదివేల పింఛన్ , పిఎఫ్ , ఈఎస్ఐ పలు సౌకర్యాలు వెంటనే అందించాలన్నారు. అంగన్వాడి కార్యకర్తలకు, పే, కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను వెంటనే అమలు చేసి అందించాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ట్రేడ్ యూనియన్ గుర్తించాలని వారు పేర్కొన్నారు. ఏ విధంగానైనా ఐసిడిఎస్ను ప్రైవేటీకరణ కరణ చేయవద్దని, ప్రైవేటీకరణ వెంటనే నిలిపివేయాలని మండల అంగన్వాడీ కార్యకర్తలు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలనుడిమాండ్ చేశారు. గత 24 రోజులుగా దేశవ్యాప్తంగా చేసిన సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని కోరారు.

# గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు...

**పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఒక్క డీఎస్సీ వేయలేదు**

**సినిమా థియేటర్ల వద్ద బ్లాక్ టికెట్లు అమ్మిన చరిత్ర గాదరి కిషోర్ ది**

**మూసీ లో ఇసుకకు కమిషన్ తీసుకున్న చరిత్ర నీది**

**టెట్ పరీక్ష నిర్వహించి డీఎస్సీ వేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది**

**సీఎం పై పరుష పదజాలం వాడితే సహించేది లేదు ఖబర్దార్ గాదరి కిషోర్**

**-టి.పిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టి.పిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పరుష పదజాలంతో గాదరి కిషోర్ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన అన్నారు. సినిమా థియేటర్ల వద్ద బ్లాక్ టికెట్లు అమ్మి, మూసీ నదిలో ఇసుక ట్రాక్టర్ లకు కమిషన్ తీసుకున్న చరిత్ర కిషోర్ ది అని ఆయన విమర్శించారు.10 ఏళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఒక్క డీఎస్సీ వేయలేదని ఈరోజు నిరుద్యోగ యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ నిరుద్యోగ యువతకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉంటారని ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా టెట్ నిర్వహించి డీఎస్సీ వేయడం జరిగిందని త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.



బిఆర్ఎస్ నాయకులు తమ ఉనికి కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అసభ్యకరమైన భాష మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం రోజు 18 గంటలు పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, అలాంటి వ్యక్తిపై విమర్శలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఆయన తెలిపారు.

## మహిళ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ చేసుకొని డబ్బులు ఇవ్వకుండా రిజిస్ట్రేషన్ చేయకుండా కులం పేరుతో దూషిస్తూ బెదరింపులకు పాల్పడిన ఒడ్యాల వేణు అరెస్ట్ రిమాండ్ తరలింపు.

**గతంలో వేములవాడ, కరీంనగర్ పోలీస్ స్టేషన్ లలో పలు కేసులు నమోదు.**

**తరచు మోసాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న ఒడ్యాల వేణు పై రౌడి షీట్ ఓపెన్.**

**ఒడ్యాల వేణు చేతిలో మోసపోయిన బాధితులు సంబంధించిన పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయాలి.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్., .**

అక్షర విజేత వేములవాడ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ...వేములవాడ పట్టణం అనుపురం(ఆర్ ఆర్ కాలనీ)కి చెందిన బొమ్మేళ లక్ష్మి %ఎ/శీ% బస్వలింగం అనే మహిళకు తిప్పాపూర్ శివారులో ఉన్న ఫ్లాట్ అమ్మి తన కూతురి పెళ్లి చేయలనుకోగా వేములవాడ పట్టణానికి చెందిన వేణు %ం/శీ% ప్రసాద్ అనే వ్యక్తి బొమ్మేళ లక్ష్మితో ఫ్లాట్ తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేస్తే ని కూతురి పెళ్లి కోసం ఆరు లక్షలు ఈస్త అని మరల ఆరు లక్షల నాకు ఇస్తే ని ఫ్లాట్ నీకు రిజిస్ట్రేషన్ చేస్తా అని నమ్మించి రిజిస్ట్రేషన్ చేసుకొని ఎలాంటి డబ్బులు ఇవ్వకుండా ఫ్లాట్ రిజిస్ట్రేషన్ చేయకుండా ఎల్లారెడ్డిపేట కి చెందిన వ్యక్తికి అమ్మడిని తెలుసుకొని లక్ష్మి వేణును అడుగగా లక్ష్మిని కులం పేరుతో తిడుతూ చంపుతానని బేధరించిగా 2022 సంవత్సరం లో వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. మరల ఒడ్యాల వేణు పెద్దమనిషుల సమక్షంలో అట్టి ఫ్లాట్ లక్ష్మి కి రిజిస్ట్రేషన్ చేయడానికి 8,50,000/- రూపాయలతో ఒప్పందం చేసుకొని ఒక లక్ష రూపాయలు తీసుకొని ఫ్లాట్ రిజిస్ట్రేషన్ చేయకుండా కులం పేరుతో దూషిస్తూ చంపుతానని బెదిరించగా లక్ష్మీ పిర్యాదు మేరకు వేములవాడ పట్టణంలో %ంఎ/ర% కేసు నమోదు చేయగా వేములవాడ ఏఎస్పీ గారు విచారణ చేపట్టి నేరం రుజువు కావడంతో వేణు ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.అంతే కాక గతంలో వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో మరియు కరీంనగర్ వన్ టౌన్, కరీంనగర్ టూ టౌన్ లో పలు చీటింగ్ కేసులు, బెదిరింపు కేసులు ,భూ సమస్యల్లో తలదూర్చి సెటిల్ మెంట్ చేయడం వట్టి కేసులు నమోదు అవ్వగా ఒడ్యాల వేణు పై రౌడి షీట్ ఓపెన్ చేయడం జరిగిదని, గతంలో వేణు పై అటెంప్ట్ మర్డర్ కేసు కూడా ఉన్నదని మరల ఇలాంటి నేరాలకు



పాల్పడితే పిడి యాక్ట్ పెట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో వేములవాడ పట్టణానికి చెందిన ఒడ్యాల వేణు కరీంనగర్ , వేములవాడ పరిసర ప్రాంతాల్లో భూ తగధల్లో తలదూర్చి ఇబ్బందులకు గురి చేస్తున్న ఆరోపణలున్న నేపథ్యంలో వేణు కిసంబంధించిన బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.


# బడాపహాడ్ లో దర్శనం నిత్యదోపిడికి పరాకాష్ట

**. . . వక్ఫ్ అధ్వర్యంలోని దర్గాలో ముజావర్ల దోపిడి**

**. . . వక్ఫ్ బోర్డు అధికారులు, ముజావర్లు కుమ్ముక్కు**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఆ ఆలయానికి వస్తున్న భక్తులను నిలువునా దోచుకుంటున్నారు. కాసులు ఇస్తేనే దైవ దర్శనం జరుగుతుంది. వారిని కనీసం ప్రశ్నించే పరిస్థితి కూడా లేకుండా పోయింది. అక్కడ వారు చెప్పిందే వేదం. ఇదేక్కడో కాదు ఉమ్మడి జిల్లాలోని వర్ని మండలం జలాల్ పూర్ గ్రామంలో వెలిసిన పెద్దగుట్ట (బడాపహాడ్) దర్గా ఉంది. దశాబ్దాల చరిత్ర కలిగిన అక్కడ దర్గాలో తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి భక్తులు దర్శనంకు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ప్రతియేటా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. అంతేగాకుండా ప్రతీ ఆదివారం, శుక్రవారం వేల సంఖ్యలో భక్తులు దర్గాను దర్శించుకుంటారు. అక్కడ ప్రతీ ఆదివారం, శుక్రవారాల్లో కందూరుతో పాటు ఉత్సవాలు ఘనంగానే జరుపుకుంటారు. అయితే అక్కడ దర్శనం నిత్యదోపిడికి పరాకాష్టగా మారింది. దర్గాకు పూలు ఎక్కించాలన్నా, చాదర్ సమర్పించాలన్నా, మేకల బలికోసం అక్కడికి తీసుకువెళ్లిన ముజావర్లు అడిగినంత ఇవ్వాల్సిందే. ఒక్కొక్క భక్తుడి వద్ద రూ.1000 నుంచి రూ.2000 వరకు ముక్కుపిండి వసూల్ చేస్తున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో అయితే ఇతర ప్రాంతాలకు చెందిన వారిని రూ.20 నుంచి 30 వేల వరకు దోపిడి చేస్తారని భక్తులు చెబుతున్నారు. అక్కడున్న ముజావర్లు (మత ప్రతినిధులు)కు కాసులు ఇవ్వాల్సిందే. వారేమైనా ఉద్యోగులా అంటే కాదు కేవలం వక్ఫ్ బోర్డు తరపున నియమించబడిన వారు. వారు ప్రతి శుక్ర, ఆదివారాల్లో దర్గాకు వచ్చే వారిని నిట్టనిలువునా దోపిడి చేస్తున్నారు. ప్రతీసారి అక్కడ ప్రభుత్వం నియమించే కాంట్రాక్టర్లు దర్గా నిర్వాహణ చూస్తుండగా ఎన్నికల కోడ్ కారణంగా కొత్త కాంట్రాక్టర్ కు దర్గాను కేటాయించకపోవడంతో ముజావర్ల దోపిడి కొనసాగుతుంది. ప్రధానంగా వక్ఫ్ బోర్డు ఆధీనంలో ఉన్న దర్గాలో వక్ఫ్ బోర్డు అధికారులు, ముజావర్లు కుమ్ముక్కై అక్కడ జరుగుతున్న దోపిడిని అరికట్టలేకపోతున్నారు. అక్కడ ముజావర్ల ప్రైవేట్ సైన్యం ఆధీనంలోనే దర్గాతో పాటు అక్కడ అద్దె గదులు లభిస్తాయి. అద్దె గదుల ధరలు కూడా హెూటళ్ళ గదుల ధరలకు ఏ మాత్రం తీసిపోవడం లేదు. రేకుల గదులకు పెద్ద మొత్తంలో డబ్బులు వసూల్ జరుగుతుంది. దర్గాలో దర్శనం కోసం వచ్చే వారు ముజావర్లు వేదించడం పరిపాటిగా మారింది. 2023 ఏప్రిల్ 15 నుంచి 2024 ఏప్రిల్ 16 వరకు గతంలో టెండర్ ను కొందరు దక్కించుకున్నారు. రూ.3 కోట్ల 45 లక్షలు వక్ఫ్ బోర్డుకు చెల్లించిన వారికి టెండర్ ను అప్పగించారు. 2024 ఏప్రిల్ 17 నుంచి వక్ఫ్ బోర్డు ఆదీనంలో బడాపహాడ్ దర్గా ఉంది. అయితే 2024 జూన్ 24న బడా పహాడ్ ఆలయ హుండిని లెక్కించగా అందులో 20 లక్షల 93 వేల 860 నగదు ఉండగా, బంగారం, వెండి కానుకల ద్వారా 39 వేలు వచ్చినట్లు వక్ఫ్ బోర్డు అధికారులు తెలిపారు. అయితే టెండర్ ముగిసినప్పటికి





కాంట్రాక్టర్ మాత్రం ముజావర్ల ద్వారా అక్కడ పాలన సాగిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వారు చెప్పిందే నడువాలని, అడిగిందే ఇవ్వాలన్న సూత్రాన్ని అమలు చేస్తున్నారు. అక్కడ భక్తులు కానుకలు, డబ్బులు ఇవ్వకపోతే ముజావర్లు దర్శనం చేసుకోనివ్వడం లేదని లేకపోతే భౌతికదాడులు చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు. ప్రత్యేక రోజుల్లో దోపిడి పరాకాష్టగా మారుతుందని వాపోతున్నారు. వక్ఫ్ బోర్డు అధికారులు దానిని పరిశీలన చేయకుండానే గుడ్డిగా గత కాంట్రాక్టర్లను నమ్మి దర్గా నిర్వాహణను అప్పజెప్పారని భక్తులు వాపోతున్నారు. ఈ విషయంపై వక్ఫ్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలను పనులను పరిశీలించిన ఆర్మూర్ డిఎల్పిఓ



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం బట్టాపూర్, తడపాకల్ గ్రామాలను ఆకస్మికంగా డి .ఎల్. పి. ఓ. అధికారి శివ కృష్ణ,విచ్చేసి ఆయా గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.ఆయా గ్రామాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను, వన మహోత్సవ పనులను, శానిటేషన్ పారిశుద్ధత, పరిశుభ్రత పనులను డిఎల్పిఓ శివకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో డి ఎల్ పి ఓ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డి. ఎల్ .పి. ఓ శివ కృష్ణ సంబంధిత వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను నాణ్యతతో కూడిన పనులు జరిగేలా చూడాలని తెలిపారు. అంతేకాకుండా వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు రోగాల బారిన గురి కాకుండా ఉండేందుకై ప్రతి వీధి వీధికి పరిశుభ్రత, పారిశుద్ధ్యంపనులు గ్రామపంచాయతీ సిబ్బందిచే వెంట వెంట చేపట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో, ఈ కాలనీలో, ప్రతి వీధివీధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా కృషి చేయాలన్నారు. గ్రామాల్లోని అన్ని డ్రైనేజీలు ప్రతిరోజు శుభ్రం చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అధికారులు పనుల పట్ల నీళ్ల సంభవిస్తే శాఖ పరమైన చర్యలు చేపడతామని ఆర్మూర్ డిఎల్పిఓ శివకృష్ణ హెచ్చరించారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో ఏరుగట్ల మండల ఎం.పీ.డీ.వో. వెంకటేశ్వర్లు, ఎం.పీ .ఓ. శివ చరణ్, ఏ.పీఓ. వెంకటేష్. ఆయా గ్రామాల కార్యదర్శులు, కారోబర్లు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టులు అందజేత



అక్షర విజేత, మోర్తాడ్ : మోర్తాడ్ మండలంలోని ఎస్సీ, బీసీ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్టులను పిఆర్టియు మండల అధ్యక్షులు మగిడి ప్రవీణ్ తన సొంత ఖర్చులతో అందించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మండల పిఆర్టియు అధ్యక్షులు మగ్గిడి ప్రవీణ్ కోరారు. తన వంతు సహకారాలు అవసరమైతే మరింత అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విట్టల్, పాఠశాల కమిటీ చైర్మన్ వరలక్ష్మి, రమేష్ గౌడ్, అంగన్వాడీ కార్యకర్త, ఆయా, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సుంకెట్ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, టై, బెల్టులు, షూస్ ఉచితంగా అందజేత



అక్షర విజేత, మోర్తాడ్ : మోర్తాడ్ మండలంలోని సుంకెట్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందమంది విద్యార్థిని, విద్యార్థులకు, షూస్, పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, టై, బెల్టులు జి.హెచ్.ఎం. పెద్ది సంతోష్ కుమార్, పప్పుల సంపత్ లు తమ సొంత ఖర్చులతో ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 వేల రూపాయల ఖర్చుతో విద్యార్థులకు ఇట్టి సామాగ్రిని అందించడం జరిగిందని వారు తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరెల విద్య అభ్యసించి గ్రామానికి, మండలానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు కోరారు. సుంకెట్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా సామాగ్రిని అందించిన వారికి మోర్తాడ్ మండల ఎంఈఓ, ఆంధ్రయ్య, ఎమ్మార్పీలు అభినందనలు, కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి



అక్షర విజేత, మోర్తాడ్ :
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి అందించాలని మోర్తాడ్ మండల బిజెపి అధ్యక్షులు పుప్పల నరేష్ ఆధ్వర్యంలో మోర్తాడ్ తసిల్దార్ జి. సత్యనారాయణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిపోయిన, వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన రైతు భరోసా, రెండు లక్షల రైతు రుణమాఫీ, కౌలు రైతుల సంక్షేమ పథకాలను ఇప్పటివరకు అందించక పోవడం విడ్డూరమని వారన్నారు. రైతుల ఓట్ల కోసమే ఎన్నికల్లో హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం రైతుల సంక్షేమ పట్ల చిత్తశుద్ధి లేదని రైతులు సర్వత్ర ఆరోపిస్తున్నారని వారు పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా రైతులతోబిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తే బి .ఆర్. ఎస్. పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్కు కూడా పడుతుందని వారు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ వెంటనే అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. అలాగే కౌలు రైతులకు సైతం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి అందించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుంట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బి.జీ. గంగారాం, మాజీ ఎంపీటీసీ ఏమ్మాజిమురళి గౌడ్, పాలెం ఖయ్యూం, సీనియర్ నాయకులు తీగల రమేష్ రెడ్డి, బద్దం గంగారెడ్డి, భోగ దేవేందర్, కస్పా లక్ష్మీ నరసయ్య, సుంకేట్ మాజీ ఎంపీటీసీ .వడ్డం ప్రసాద్, పలువురు బిజెపి నాయకులు, బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వాహన దారులు తప్పనిసరిగా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి



అక్షర విజేత, మోర్తాడ్ : మోర్తాడ్ మండల కేంద్రం జాతీయ రహదారి పై గల తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆర్మూర్ డివిజన్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జాతీయ రహదారిపై వచ్చి వెళ్లే వాహనాల తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్ లేకుండా, సరైన కాగితాలు లేకుండా, హెల్మెట్లు లేకుండా, కొనసాగుతున్న వాహనాలకు ఆర్మూర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డి జరిమానాలు విధించారు. కొన్ని వాహనాలకు ఇన్సూరెన్స్ లేకపోవడం ,మైనర్లు సైతం వాహనాలు నడిపిన వారిపై, ఫిట్నెస్ లేని వాహనాలకు జరిమానాలు విధించారు. ఆర్మూర్ డివిజన్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ నూతన చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని వాటిని ఉల్లంఘిస్తే నష్టపరిహారాలతో పాటు, జైలుకు పాలు అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు.కాబట్టి వాహన చోదకారులు వాహనాలకు సంబంధించిన సరి అయిన లీగల్ పేపర్లు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని, అంతేకాకుండా వాహనాలను సైతం సీజ్ చేయవలసిన అవసరం వస్తుందని,ప్రతి ఒక్క వాహన దారులు చట్టానికి లోబడే బాణాలను వాహనాలను నడపాలని ఆర్మూర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డి కోరారు.

## బాల్కొండ మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ ను సన్మానించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ :
మినరల్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ ను హైదరాబాదులోని స్వగృహంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కలిసి పూలమాలలు వేసి, శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి రావడం షబ్బీర్ అలీ కు క్యాబినెట్ హెూదా మంత్రి పదవులు అందించడం, అంతేకాకుండా బాల్కొండ నియోజకవర్గానికి చెందిన మాజీ బాల్కొండ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఇరవత్రి అనిల్ కు మినరల్ కార్పొరేషన్ చైర్మన్ గా, మానాలమోహన్ రెడ్డికి రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్గా, రాష్ట్ర కిసాన్ కేత్ సెల్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డికిరాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్గా, కాసుల బాలరాజు కు అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ పదవులు సీఎం రేవంత్ రెడ్డి అందించడం అభినందనీయమని అన్నారు. బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించేలా తనకు సహకారాలు అందిస్తే మరింత కాంగ్రెస్ పార్టీని బాల్కొండ నియోజకవర్గంలో బలోపేతం చేయడమే కాకుండా, తన వంతు కృషి చేస్తానని ప్రతి ఒక్కరు సహకరించాలని సునీల్ కుమార్ రెడ్డి కోరారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్ కు కృషి చేసిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు




అక్షర విజేత ఖమ్మం:- గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణంలో ధంసలాపురం వద్ద ఎగ్జిట్ మార్గం లేక స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆ సమస్య పరిష్కారానికి కృషి చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని బుధవారం ఆయా ప్రాంతాల కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కీలక హైవే నిర్మాణంలో ఎగ్జిట్ మార్గం లేక స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని విన్నవించగా.. తనవంతుగా కీలక కృషి చేసినందుకు మంత్రికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మీ మనోహర్ రావు, 23వ డివిజన్ కార్పొరేటర్ ఆళ్ల నిరీషా అంజిరెడ్డి, కార్పొరేటర్ మడూరి ప్రసాద్, 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి తమ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ హెూమ్స్ అధినేత దేవరపల్లి శ్రీనివాసరెడ్డి (డీఎస్సార్), మందడపు రామకృష్ణా రెడ్డి, శ్రీరామ్ హిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బెల్లం మనోహర్ రావు, నాయకులు మందడపు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్రాంరెడ్డి, మడూరి సైదారావు, రామకృష్ణాపురం, పందిళ్ళపల్లి ముఖ్య నాయకులు, 16, 18, 21, 23 వ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగు న్యూస్ జర్నలిస్ట్ శ్రీ చరణ్ పై దాడికి నిరసనగా వేములవాడలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన.



అక్షర విజేత వేములవాడ
ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల నిరసన కార్యక్రమానికి కవరేజ్ కి వెళ్ళిన జీ తెలుగు న్యూస్ జర్నలిస్ట్ శ్రీ చరణ్ పై పోలీస్ అధికారి సీఐ రాజేందర్ దాడికి నిరసనగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో తెలంగాణ చౌక్ లో అఖిలపక్షం ఆధ్వర్యంలో నల్ల బ్యార్జీలు ధరించి నిరసన తెలిపారు. తెలంగాణ చౌక్ నుంచి, తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివెళ్లి, తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేసే జర్నలిస్టులపై, పోలీసులు దాడి చేయడం అమానుషమని, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న మీడియాపై, మీడియా ప్రతినిధులపై పోలీసులు దాడులు చేయడం ఏంటి అని ప్రశ్నించారు. జర్నలిస్టు శ్రీ చరణ్ పై దాడి చేసిన సీఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నిమ్మ శెట్టి విజయ్, గోలి మహేష్, ఈర్లపల్లి రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ముద్రగోల వెంకటేశం, బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు, విద్యార్థి సంఘం నాయకులు,జర్నలిస్టులు, తదితరులు ఉన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శుక్రవారం జూలై 12,2024
హైదరాబాద్

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

## నేడు ఘనంగా తెలంగాణ ఇంజనీర్ డే



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ మండలం జీడిచెనులోని ఎంపీపీఎస్ పాఠశాలలో గురువారం తెలంగాణ ఇంజనీర్ నవాబ్ జంగ్ బహదూర్ జయంతి సందర్భంగా తెలంగాణ ఇంజనీర్ డే ను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులుపుల్లూరి బాలకృష్ణ మాట్లాడుతూ నవాబ్ జంగ్బహదూర్ నిజాం సాగర్ ప్రాజెక్టు, వైరా ప్రాజెక్టు,అప్పర్ మానేర్ ప్రాజెక్టు, డిండి ప్రాజెక్టు, కడేం ప్రాజెక్టులను నిర్మించారని అన్నారు.

## న్యాయవాది రవీందర్ రెడ్డి పై చేయి చేసుకున్న ఏఎస్ఐ ఉమా రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలి



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

సిద్దిపేట కోర్టులో పనిచేసే న్యాయవాది రవీందర్ రెడ్డి పై చేయి చేసుకున్న ఎ ఎస్ఐ ఉమారెడ్డి పై కట్టిన చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా నరసాపూర్ ఫస్ట్ క్లాస్ మేస్త్రి కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో రవీందర్ రెడ్డి అనే న్యాయవాది బెల్ ఆర్డర్ తీసుకొని ఏఎస్ఐ ఉమారెడ్డి దగ్గరకు షూరిటీ పెట్టడానికి వెళ్ళగా న్యాయవాది రవీందర్ రెడ్డిపై ఏఎస్ఐ ఉమా రెడ్డి దురుసుగా ప్రవర్తించడమేగక, న్యాయవాదిపై చేయి చేసుకొని, అక్రమంగా కేసు బాణయించడని తెలిపారు. న్యాయవాదిపై కేసు పెట్టిన ఏ ఎస్ ఐ ఉమా రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని, అలాగే ఆయన పైన చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయవాది రవీందర్ రెడ్డి కి న్యాయం చేయాలని, లేనియెడల ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బార్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## చింతలపూడి ఎంఈఓ కార్యాలయం వద్ద ఎస్ ఎస్ ఏ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ ధర్నా




అక్షర విజేత: చింతలపూడి

ఔట్సోర్సింగ్ సిబ్బందిని వెంటనే కాంట్రాక్టు ఉద్యోగులుగా మార్చాలని చింతలపూడి మండలం ఎడ్యుకేషన్ ఆఫీసు ఆవరణలో మధ్యాహ్న విరామ సమయంలో సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఫెడరేషన్ జేఏసీ నిరసన చేపట్టారు. ఔట్సోర్సింగ్ దిన వేతన సిబ్బందిని వెంటనే ఒప్పంద పద్ధతిలోకి మార్చాలని, అతిధి, దినసరి వేతన సిబ్బందిని వెంటనే రెన్యువల్ చేయాలని, పెండింగ్ వేతనాలు, సమ్మెకాలపు జీతం, సమ్మె ఒప్పందాలు అమలు, హెచ్ఆర్ పాలసీ, ఎంటీఎస్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోడ శ్రీను, ప్రసాదు, వెంకట్, మాధవ్, నిర్మల కుమారి, నాగమణి మొదలగువారు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థుల కష్టాలను పట్టించుకునే అధికారులు లేరా

### విద్యాధికారులు మరియు ప్రయివేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు కుమ్మక్కు అయ్యారా

### ఏ ఐ ఎస్ బి ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ కొండ ప్రశాంత్

### ప్రైవేటు పాఠశాలలకు అమ్ముడుపోయిన విద్యాధికారులు...

అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా విద్యను వ్యాపారం చేస్తున్న పలు ప్రయివేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలపై విద్యాధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఏ ఐ ఎస్ బి ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ కొండ ప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేసారు. ఈటీవల జరిగిన ప్రైవేటు విద్యాసంస్థలపై ధర్నాలు ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు అధికారులు కలిసి కమిషనర్ తో ప్రైవేటు పాఠశాల పై ధర్నాలు చేయకూడదు కఠిన చర్యలు తప్పవు అని చెప్పించి, ప్రైవేటు పాఠశాలలు కార్పొరేట్ సంస్థలు కలిసి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాలు యూనిఫామ్ లు అమ్ముకుంటూ లక్షల్లో లాక్కుంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఏం చేయలేని పరిస్థితి లాగా మారిపోయిందని ఏ ఐ ఎస్ బి ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ కొండ ప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రయివేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలపై మా విద్యార్థి సంఘము ఆధ్వర్యంలో భౌతిక దాడులు తప్పవని కొండ ప్రశాంత్ హెచ్చరించారు. సిద్దిపేట కమిషనర్ సి పి బి. అనురాధ తక్షణమే విద్యార్థి సంఘాలపై ప్రకటించిన ప్రకటనను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుపేద విద్యార్థులకు అన్యాయం జరిగితే గతం లో తెరాస ప్రభుత్వాన్ని పాతరేసినట్టు, తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా మా విద్యార్థి సంఘాలు విద్యార్థులతో కలిసి మట్టు పెడతామని ఏ ఐ ఎస్ బి ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ కొండ ప్రశాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రశ్నించే నాధుడే



లేకపోయారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన తీరు ఇదేనా అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రానున్న రోజుల్లో మా ఏ ఐ ఎస్ బి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతమని కొండ ప్రశాంత్ అన్నారు. ఈ కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా నాయకులు రాజు, కృష్ణ, మహేష్, స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల గోడు తీరేది ఎప్పుడు.!

### ఎస్ఎఫ్ఐ నేతల మండిపాటు

### స్కాలర్షిప్ లపై చలో కలెక్టరేట్ నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నేతలు.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

వనపర్తి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేసి, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా చలో కలెక్టరేట్ కు భారీగా విద్యార్థులు ర్యాలీగా వెళ్లి ముట్టడించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా అధ్యక్ష,కార్యదర్శి రాఘవ,ఎం.ఆది మాట్లాడుతూ... కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య అంధకారంలో ఉందని మొదట పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థుల చదువులపై చిన్న చూపు చూసింది. పేద విద్యార్థులు అందులోనూ ఎస్సీ,ఎస్టీ, బీసీ సామాజికంగా వెనకబడిన తరగతుల విద్యార్థులు ఉన్నత చదువులు ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుతున్నారు. గత ఆరేళ్ళ నుండి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు చదువులను మధ్యలోనే మానేయాల్సిన దుస్థితి ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు.వీరికి సంవత్సరానికి మూడు వేల కోట్లు అవసరం అవుతాయి. కానీ గత ఆరు సంవత్సరాల నుంచి మొత్తం 8,214 కోట్ల రూపాయల ఫీజు బకాయిలు ఉన్నాయని ప్రభుత్వం విద్యార్థులు ఆందోళన చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం,పాలకులు మారిన విద్యార్థుల జీవితాలు మారడం లేదని విమర్శించారు. తక్షనమే పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేసి కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని,లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు లేక రోడ్లపైకి విద్యార్థులు వచ్చి ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, పెద్దమందడి బీసీ బాలుర హాస్టల్ శిథిలావస్థకు చేరుకుంది. తక్షణమే హాస్టల్ ఏర్పాటు చేయాలని, వనపర్తి జిల్లా కేంద్రంలోని బీసీ హాస్టల్ కు స్థలం, బడ్జెట్ ఉన్న పనులు ప్రారంభించకపోవడం ఏంటని ప్రశ్నించారు. నూతనంగా ఏర్పడ్డ






చిన్నంబావి,అమరచింత, మదనపురం,రేవల్లి మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి, ప్రభుత్వ విద్యా రంగ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, అనిల్,జిల్లా కమిటీ సభ్యులు సాయి, రమేష్, నీలోత్పల్, వెంకటేష్ ,పూజ ,శ్వేత, రాజ వర్ధన్, లక్ష్మణ్, రాజేష్ విద్యార్థిని విద్యార్థులు

# ప్రతి మొక్కను పసిపిల్లాడిల కాపాడుకోవాలి.

### మొక్కలు పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఎమ్మెల్యే మేఘా రెడ్డి.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను పసిపిల్లాడిలా కాపాడుకోవాలని, లక్షల సంఖ్యలో మొక్కలు నాటడంపై పెట్టిన దృష్టిని వాటిని సంరక్షించే చర్యలపై దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు.గురువారం వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామ శివారులోనే ఫారెస్ట్ స్థలంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే గారు పాల్గొని మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.చెట్లను పెంచడం ద్వారా పుష్కలంగా ప్రాణవాయువు లభించడంతోపాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు పెళ్లిరోజులకు పండగ రోజులలో.ఇండ్ల వద్ద పంట పొలాల్లో వీలున్నప్పుడల్లా మొక్కలు నాటి వాటిని పెంచాలని ఆయన సూచించారు.అధికారులు వారం వారం మొక్కల సంరక్షణపై రివ్యూ సమావేశం నిర్వహించి మొక్కల పెంపకానికి కావలసిన తగు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు ప్రకృతిని మనం కాపాడితే అది మనను మన భవిష్యత్తు తరాలను కాపాడుతుందని ఆయన అన్నారు కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సవాయి గూడెం గ్రామ ప్రత్యేకాధికారి నితిష్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు



## దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలో మంచినీటి కటకట కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి ఆవేదన



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- గత మూడు సంవత్సరాల నుండి దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో బౌరంపేట్ లో మంచినీరు లేక నానా అవస్థలు పడుతున్న ప్రజలు గతంలో పంచాయతీ వేసిన సుమారు ఎనిమిది బోరుబావుల నుండి నీరు వచ్చేది ఇప్పుడు కేవలం ఒక్క బోరుబాయి మాత్రమే పనిచేస్తుంది కాలిపోయిన కూలిపోయిన బోర్లను పట్టించుకోని అధికారులు అప్పుడు ఐదు వేల జనాభా ఇప్పుడు పదిహేను వేల జనాభా పైనే అవసరం అధికం అయింది. మున్సిపల్ అధికారులను అడిగితే ఇప్పుడు వాటర్ వర్క్స్ హైదరాబాద్ మానేజ్మెంట్ వాటర్ సప్లై వాళ్లకు హ్యాండ్ ఓవర్ అయిపోయినాయి మనచేతిలో లేదు అంటున్నారు హెచ్ఎండబల్యూఎస్ వాళ్ళను అడిగితే ఈరోజు ఆరోజు అని సంవత్సరాలు గడిచిపోతున్నాయి నీళ్లు లేవు గని నల్లా బిల్లులు మోగిపోతున్నాయి అధికారుల నిర్లక్ష్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రతిరోజు ప్రతి గల్లీ నుండి నీళ్లు నీళ్లు అని కౌన్సిలర్ కు ఫోన్ల ఒత్తిడి జేబుకు చిల్లు పడుతుంది కొంతమంది సొంత డబ్బులు పెట్టి నీళ్లు కొని పోసుకుంటున్నారు కొందరి పేదలకు కౌన్సిలర్ బాలమణి కృష్ణారెడ్డి సొంత డబ్బులు పెట్టి పోయిస్తున్నారు వాటర్ వర్క్స్ పూర్తి అయ్యే వరకు కనీసం మున్సిపల్ ట్యాంకర్లు కూడా ఆరెంజ్ చేయడం లేదు వాళ్ళు చూడక వీళ్ళు చూడక ప్రజలు ఇటుపోవాలి

## మక్తల్ ఎమ్మెల్యేకు వీఆర్ఏల వినతి...



అక్షర విజేత /మరికల్/ ధన్వాడ:
మరికల్ :నారాయణపేట జిల్లా లోని మరికల్ మండల కేంద్రంలో గురువారం మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వీఆర్ఏల ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 37 97 మంది వీఆర్ఏలు 61 సంవత్సరాలు పూర్తి కావడం జరిగిందన్నారు. అట్టి వారసులకు కొత్తగా తీసుకోవాలని వారు కోరారు. ప్రస్తుతం వారి కుటుంబాల పరిస్థితి దారుణంగా మారిందని వీఆర్ఏలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం నేటి వరకు 17 మంది వీఆర్ఏలు మృతి చెందడం జరిగిందని వివరించారు. జీవో నెంబర్ 81- 85 ప్రకారం విఆర్ఏ లను వివిధ శాఖల్లో నియమించడం జరిగిందన్నారు. 61 సంవత్సరం ఉన్న వీఆర్ఏలకు వారసత్వ నియామకాలు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 61 సంవత్సరాలు పూర్తయిన వీఆర్ఏ కుటుంబ సభ్యులకు విఆర్ఏ లుగా నియామకాలను ఇవ్వాలని వారు కోరారు. ఇప్పటికైనా వీఆర్ఏ కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మెల్యేని కోరారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, శ్రీనివాసులు, నరసమ్మ, సిద్దు,నరసింహ,కురుమయ్య,రాయుడు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.ఇప్పటికైనా వీఆర్ఏ కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మెల్యేని కోరారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, శ్రీనివాసులు, నరసమ్మ, సిద్దు,నరసింహ,కురుమయ్య,రాయుడు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.




## "బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన గ్రామ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు గౌడ్,



అక్షర విజేత న్యూస్: మునగాల
మునగాల: మండలపరిధిలోని కలకోవ గ్రామంలో ప్రాథమిక పాఠశాల కలకోవ, నందు గత 14 సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘనంగా గ్రామసర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబుగౌడ్, ఎంపీటీసీ సభ్యులు గన్న భవాని నరసింహారావు గార్ల,ఆధ్వర్యంలో గ్రామప్రజలు ఉపాధ్యాయులను ఘనంగాసన్మానించారు,ఈసంర్భగా గ్రామమాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు గౌడ్, మాట్లాడుతూ, పాఠశాలలో గత 14,12, 2,సంవత్సరాలుగాపనిచేసిన ఉపాధ్యాయులు వై. విక్రమ్ రెడ్డి, వై.సుభాష్ చంద్రబోస్, ఎస్ రాములు,పాఠశాలఅభివృద్ధికి ఎంతో కృషిచేసి,పిల్లలసంఖ్యను పెంచారు,పిల్లలకు మోడల్ స్కూల్లో సీట్లువచ్చేటట్టుగా వారికి సరైనటువంటి విద్యను అందించి అత్యధిక సీట్లు సాధించిన పాఠశాల అంటే కలకోవ గ గుర్తింపు తెచ్చారు, వారిసేవలను మరువలేమని కొనియాడారు,వారిస్థానంలో వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు,ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దొంతగాని సుధాకర్, హై స్కూల్ చైర్మన్ చిర్రా వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శి పనస విజయ్, మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య, వార్డు మెంబర్స్ మునగలేటి వీరబాబు బచ్చు శ్రీనివాసు కో ఆప్షన్ సభ్యులు పనస వీరయ్య,దొంతగాని రవిబాబు, అమరగాని వీరభద్రం, దొంగరిమోహన్ రావు, పనస పెద్ద శ్రీను, పనస శ్రీను,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడవల్లి శ్రీనివాస్,ఉపాధ్యాయులు సీతానాగలక్ష్మి,రాజేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డారపు నాగేశ్వరరావు,అంగన్వాడీ టీచర్ ముదిగొండ లలిత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,ఆయా మరియమ్మ,మధ్యాహ్నభోజన నిర్వాహకులు కుంభజడనాగమ్మ, చంద్రమ్మ,నాగమ్మ,వీరబాయి, వెంకటమ్మ, స్వీపర్ చిర్ర మైసమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు.... కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.





అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:
మరికల్ ల్లో కల్యాణ లక్ష్మి – షాది ముబారక్ చెక్కుల పంపిణీ. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి. అర్హులైన నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి-షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఇట్టి చెక్కులను దుర్వోగం చేసుకోకుండా చూసి ఖర్చు చేసుకోవాలన్నారు. ఇంటి యజమాని అకౌంట్లో డబ్బులను వేయడం జరుగుతుందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకటించిన 6 సంక్షేమ పథకాలను నిరుపేదలను గుర్తించి అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇట్టి పథకాలను దశలవారీగా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి శాలువాలు పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మరికల్ మండల తాసిల్దార్ సునీత, మండల ఆర్ ఐ శ్రీశైలం, సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బే లాగొంది వీరన్న, ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై వెంకట్రామారెడ్డి, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, డిసిసి జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాసరెడ్డి, నారాయణపేట జిల్లా బీసీ సంఘం జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య, కాంగ్రెస్ మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, నాయకులు టైసన్ రాఘవేంద్ర, జంగిడి రవి, మంగలి రాఘవేంద్ర, జిన్నారం గ్రామ కాంగ్రెస్ నాయకులు బర్ల అశోక్ కుమార్ ,సుదర్శన్, బర్ల పద్మమ్మ, లక్ష్మి, బాలయ్య ,నవీన్ మహేష్ ,అంజన్న, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.మంగలి రాఘవేంద్ర, జిన్నారం గ్రామ కాంగ్రెస్ నాయకులు బర్ల అశోక్ కుమార్ ,సుదర్శన్, బర్ల పద్మమ్మ, లక్ష్మి, బాలయ్య ,నవీన్ మహేష్ ,అంజన్న, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## తాహ సిల్దార్ కార్యాలయంలో మీసేవ ఆపరేటర్ల సమావేశం



అక్షర విజేత న్యూస్...
మునగాలజి
తాహ సిల్దార్ కార్యాలయంలో మీసేవ ఆపరేటర్ల సమావేశం
మునగాల న్యూస్ : తహసీల్దార్ వి.ఆంజనేయులుగారి ఆధ్వర్యంలో మీసేవ ఆపరేటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ ఆపరేటర్లువివిధ ధ్రువీకరణ పత్రముల ఆన్లైన్ కొరకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు మాత్రమే వసూలు చేయాలన్నారు, అంతకంటే ఎక్కువ వసూళ్లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ధరల సూచిక బోర్డులు మీసేవ కేంద్రం లలో ఉంచాలని సదరం సర్టిఫికెట్ల కోసం ట్రై చేసుకున్న వికలాంగుల నుంచి అధికంగా వసూళ్లు చేయవద్దని హెచ్చరించారు. మీసేవ ఆపరేటర్లకు బయట వ్యక్తుల నుంచి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ సందర్భంగా మీసేవ బాండ్ పేపర్లు మీసేవ సెంటర్ లోనే కాకుండా ఇతర ఇంటర్నెట్, సిఎస్సి సెంటర్లో కూడా ఉన్నాయని మునగాల సామాజిక కార్యకర్త గంధం సైదులు తాహ సిల్దార్ కు ఫిర్యాదు చేశారు. వీటి మీద తనిఖీలు చేయాలని కోరారు. స్పందించిన ఆయన త్వరలోనే సెంటర్ల పైన తనిఖీలు చేస్తామన్నారు. అనంతరం మీ సేవ ఆపరేటర్లకు వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మరియు నిర్వహణ విషయంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, ఆర్ ఐ రామారావు తదితరులు పాల్గొన్నారు

## " టీ " తాగితే క్యాన్సర్ వ్యాధి !?



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
టీ తాగితే క్యాన్సర్ వ్యాధి వస్తుందని ప్రతి సెల్ ఫోన్లలో వాట్సాప్ లో ప్రచారం జోరుగా కొనసాగుతుంది. టీ పొడిలో పురుగుల మందులు ఎరువుల ఆనవాళ్లను పక్క రాష్ట్రమైన కర్ణాటక ప్రభుత్వం కర్ణాటక హెల్త్ డిపార్ట్మెంట్ గుర్తించడం జరిగిందని జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. ఇట్టి ప్రచారం నారాయణపేట జిల్లాలో ని ప్రతి గ్రామంలో జోరుగా కొనసాగుతున్నాయి. ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్న టీ స్టాల్ లో టీ పొడిలను అధికారులు శాంపిల్స్ లను సేకరిస్తున్నట్లు సమాచారం. కర్ణాటక రాష్ట్రానికి పక్కనున్న నారాయణపేట జిల్లాలో ప్రతి గ్రామంలో జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పేట జిల్లాలోని ప్రతి గ్రామంలో కొనసాగుతున్న టీ స్టాలపై జిల్లాస్థాయి అధికారులు పరిశీలించాలని పలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

## పర్యావరణ కవిత పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన శ్రీ భాస్కర స్కూల్ విద్యార్థిని



అక్షర విజేత
ఎర్రుపాలెం:
ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అదేవిధంగా నేషనల్ గ్రీన్ కార్ప్స్ వారు నిర్వహించిన భూమి పునర్ధరణ అనే అంశంపై నిర్వహించిన కవితా రచన పోటీలలో స్థానిక ఎర్రు పాలెం మండలం మీనవోలు గ్రామం లోని శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థిని హాసిని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. మంగళవారం శ్రీ భాస్కర స్కూల్ కరస్పాండెంట్ బట్ల పెనుమర్తి సూర్యనారాయణ, డైరెక్టర్ వెంకటేశ్వరావు ,ప్రిన్సిపల్ శ్రీదేవి, కాటయ్య ఆధ్వర్యంలో హాసిని ని ఖమ్మం జిల్లా డీఈఓ ఏటూరి సోమశేఖర్ శర్మ,ఎన్జీసి కాంపిటేషన్ కన్వీనర్ జగదీష్, మండల ఎంఈఓ ఎం ప్రభాకర్ రావు విద్యార్థిని అభినందించారు. అదేవిధంగా స్కూలుకు,గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేచ్చినందుకు స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలిపారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం జూలై 12,2024

## జూనియర్ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమం నిర్వహణ. లయన్స్ క్లబ్ స్నేహబంధం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం. లయన్స్ క్లబ్ జిల్లా ద్వితీయ గవర్నర్ విజయలక్ష్మి.



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో బుధవారం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. లయన్స్ క్లబ్ స్నేహబంధం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధిక జనాభా పెరుగుదల వల్ల కలిగే సమస్యల గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ద్వితీయ గవర్నర్ లయన్ విజయలక్ష్మి, క్యాబినెట్ సెక్రటరీ శ్రీధర్, కోఆర్డినేటర్ నరసింహారాజు, రామాయంపేట అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, కోశాధికారి గంగారం,రవీందర్ గౌడ్,జగన్నాథ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలి -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. సారంగాపూర్ ప్రభుత్వ హైస్కూల్ లో గత రెండు రోజుల కింద ఎనిమిదోతరగతి చదువుతున్న సులోచన అనే విద్యార్థిని కరెంటు షాక్ తగిలి గాయలపాలైన విషయం తెలుసుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా గురువారం విద్యార్థిని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం విద్యార్థిని తల్లితండ్రులతో కలిసి పాఠశాలను సందర్శించి ఎమ్మెల్యే విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యను తెలుసుకోవడం జరిగింది, అనంతరం జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారికి ఫోన్లో మాట్లాడారు. అర్బన్ లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పాఠశాలలు ప్రారంభం అయ్యి నెల రోజులు గడుస్తున్న, చాలా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు లేకపోవడం ప్రభుత్వానికి సిగ్గు చెటని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పైన దృష్టిపెట్టాలన్నారు. నిర్లక్ష్యంతో పిల్లలు ప్రాణాలు పోతే చూస్తూ ఊరుకోమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటాం అని విద్యశాఖ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపిజిల్లా ఉపాధ్యక్షుడు నాగోల్ లక్ష్మీనారాయణ, ఇలా మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఖైజార్, ఆనంద్, పవన్,కృష్ణ, బాబీ, సారంగాపూర్ మండలఇలా మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఖైజార్, ఆనంద్, పవన్,కృష్ణ, బాబీ, సారంగాపూర్ మండల బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పల్వనూర్ లో సిజనల్ రోగాల బారిన పడకుండా ప్రజలకు ముందస్తు వైద్యం

### దౌల్తాబాద్ పిహెచ్ సి డాక్టర్ హిమబిందు వైద్య బృందం

### పాల్గొన్న ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘము జిల్లా ఉపాధ్యక్షుడు ఆవుల మల్లేశం



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
గ్రామాల్లో నివసించే ప్రజలకు సిజనల్ రోగాల బారిన పడకుండా దౌల్తాబాద్ పిహెచ్సి సెంటర్ కి చెందిన వైద్య బృందం బోర్పాట్ల పాల్వనూర్ గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో సిస్టర్ మీనా, బాలమని లతో కలిసి గ్రామలలో రోగాల గురించిరించి వివరించారు. ప్రజలు డెంగ్యూ, కలరా, విరోచనాలు, వాంతులు, జలుబు, దగ్గు, లాంటి అంటురోగాల భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమలు, ఈగలను నివారించాలని సూచించారు. నీటిని వృధాగా నిలువ ఉంచారదని పాత టైర్లు, పూల కుండీలలో ఎక్కువ రోజులు నీరు నిలువ ఉండకుండా తగు జాగ్రత్తలు తీలుకోవలని ప్రజలకు తెలియ జేశారు. పల్వనూరు గ్రామాల్లో జరిగిన ఈ అవేర్నెస్ కార్యమంలో స్థానిక నాయకుడు అల్ ఇండియా అంబెద్కర్ సంఘము సంగారెడ్డి ఉపాధ్యక్షుడు ఆవుల మల్లేశం పాల్గొని ప్రజలు వర్షాకాలంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం డాక్టర్ హిమబిందు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందు గోలీలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వాసిరెడ్డి రామనాధం.



అక్షర విజేత బోనకల్ : కొత్తగూడెం భద్రాచలం జిల్లా అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కట్రం స్వామి దొర అధ్యక్షతన బుధవారం జగన్నాధపురం గ్రామంలో లో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ జెండా పండుగ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తో కలిసి తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు లో తెలంగాణ లో తెలుగు దేశం పార్టీ కీలకం కాబోతుందని, రాబోయే రోజుల్లో అధికారంలోకి వస్తుందన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడు గా పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయకేతనం ఎగరవేయాలని కోరారు. దళితున్ని స్పీకరు గా చేసిన చంద్రబాబుని విమర్శించే వాళ్లు, హైదరాబాద్ లో గతం లో పాలించింది ఎవరో తెలుసుకోవాలన్నారు. సూర్య చంద్రుల వెలుగు ఉన్నంత కాలం తెలంగాణ లో తెలుగు దేశం ఉంటుందన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కూరపాటి వెంకటేశ్వరరావు, కొండబాల కరుణాకర్ వివిధ మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, ఖమ్మం నగర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేసిన 'రాయికల్ పోలీస్ శాఖ '




అక్షర విజేత, రాయికల్: రాయికల్ మండల కేంద్రం నుండి ఇటిక్యాల గ్రామం వెళ్లే రహదారి (రోడ్డు) లో గల ఉగివాగు వంతెన సమీపంలో ప్రమాదాల హెచ్చరిక బోర్డును 'రాయికల్ పోలీస్ శాఖ' తరపున ఏర్పాటు చేశామని ఎస్సై టి అశోక్ కుమార్ తెలిపారు.ఉగి వాగు వంతెన ఎత్తు తక్కువ ఉండి, వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు సరిగ్గా లేకపోవడం వలన ఇటువైపు, అటువైపు వెళ్లే వాహనదారులకు భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు, వాహనాలను వంతెనలపై, మూలమలుపుల దగ్గర అతివేగంగా నడపకుండా ఉండడానికి ప్రజల క్షేమం, భద్రత మా బాధ్యతగా ఈ ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశామని రాయికల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి .అశోక్ కుమార్ తెలిపారు.

## శ్రీశైలమల్లన్నను దర్శించుకున్న రాజమండ్రి ఎమ్మెలే



అక్షరవిజేత, శ్రీశైలం :
శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం గురువారం రాజమండ్రి ఎమ్మెల్యేగోరంట్ల బుచ్చయ్య చౌదరి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయ రాజగోపురం వద్ద అర్చకస్వాములు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేకం అమ్మవారికి కుంకుమార్చన పూజలను నిర్వహించారు.

## విద్యార్థులకు ప్లేట్లు గ్లాసుల పంపిణీ



అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలం ముత్యంపేట గ్రామం ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో 30 మంది విద్యార్థులకు సరిపడా ప్లేట్లు,గ్లాసులను గురువారం నల్లపు మల్లేశం పంపిణీ చేశాడు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, నాయకులు వీరబత్తిని ప్రతాపు, జీవన్,పుష్ప నాదం,శ్రీనివాసు,హరినాథ్ గణేష్,రాజేంద్రర్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుర్రం రాజు,ఉపాధ్యాయుడు కిషోర్ కుమార్,అంగన్వాడి కార్యకర్త శోభారాణి పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి....
## - పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్....





అక్షర విజేత/మరికల్/ధన్వాడ: ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గర్వపడేలా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు.
గురువారం ధన్వాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎంతమంది స్టూడెంట్స్ ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతిలో ఎలా విద్యా బోధన చేస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదిలో ఈసారి 100% ఫలితాలు సాధించాలని ఆదేశించారు. జిల్లాలో ఎన్ని స్క్రీన్స్ వచ్చాయని అడగగా 320 స్క్రీన్స్ వచ్చాయని ప్రత్యేక అధికారి తెలిపారు. స్క్రీన్ లో ఎన్ని లెసన్స్ ఉన్నాయి వాటిలో అర్థం కానివి ఏవైనా ఉన్నాయా అని విద్యార్థులను అడిగారు. అలాగే ఎన్ సి సి సెలక్షన్ విధానం, విద్యార్థుల ఎంపిక గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో కలెక్టర్ హాజరై కాంప్లెక్స్ ఉద్దేశం గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎన్ని స్కూల్ కాంప్లెక్స్ ఉన్నాయని అడిగారు. ఒకటి నుండి 5 తరగతి వరకు విద్యాబోధనలో తొలిమెట్టు కార్యక్రమం ఎలా నడుస్తుందని అడిగారు.ఈ కార్యక్రమంలో డి. ఈ. వో. ఘని, ఎస్.వో.శ్రీనివాస్ తహసీల్దార్ ,అధికారులు పాఠశాల హెడ్మాస్టర్ తదితరులు ఉన్నారు.మండలంలో ఎన్ని స్కూల్ కాంప్లెక్స్ ఉన్నాయని అడిగారు. ఒకటి నుండి 5 తరగతి వరకు విద్యాబోధనలో తొలిమెట్టు కార్యక్రమం ఎలా నడుస్తుందని అడిగారు.ఈ కార్యక్రమంలో డి. ఈ. వో. ఘని, ఎస్.వో.శ్రీనివాస్ తహసీల్దార్ ,అధికారులు పాఠశాల హెడ్మాస్టర్ తదితరులు ఉన్నారు.

## ముస్లిమ్ గ్రేవీయార్డ్ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



అక్షర విజేత రాజేంద్రనగర్
రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీలో మంచిరేవులలో మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కమీషనర్ ప్రవీణ్ రెడ్డి ,స్థానిక కౌన్సిలర్ లంకల పద్మ వీర రెడ్డి గారితో కలిసి 30 లక్షల వ్యయంతో ముస్లిమ్ గ్రేవీయార్డ్ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గండిపేట మండల్ మాజీ వైస్ ఎంపీపీ లంకల పాపి రెడ్డి,సింగల్ విండో మాజీ చైర్మన్ నెలిపల్లి బూచి రెడ్డి,మాజీ వార్డు సభ్యులు దొబ్బ లక్ష్మణ్, ఇంజనీర్ డిపార్ట్మెంట్ శేఖర్, దొబ్బ యాదయ్య, దొబ్బ భాస్కర్ ఎండీ.ఆఫ్జాల్,అక్బర్,అజాం, గౌస్, రవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడండి. అల్లవరపు అచ్చారావు ట్రీడ్స్ సంస్థ డైరెక్టర్.




అక్షర విజేత కోటనందూరు.
ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తాండవ రూరల్ ఎకనామికల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ అల్లవరపు అచ్చారావు అన్నారు. కాకినాడ జిల్లా ,కోటనందూరులో ప్లాస్టిక్ నివారణ కార్యక్రమం అవగాహన సదస్సులు తాండవ రూరల్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు ఉత్తరాంధ్ర పర్యావరణ నెట్వర్క్ సంస్థ వారిచే నిర్వహించారు. గ్రామాలలో మహిళలతో తిరుగుతూ ప్లాస్టిక్ నివారిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అచ్చారావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల మన జీవన విధానం ఏ విధంగా దుష్పరినామాలకు దారితీస్తుందో వివరిస్తూ, ప్లాస్టిక్ భూమిలో కలుషితం అవ్వాలంటే కొన్ని వందల సంవత్సరాలు పడుతుందని,దాని వలన భూగర్భ జలాలు అడుగంటి పోవడానికి అవకాశం ఉంటుందని, ఆకాశంలో ఓజోన్ పొర దెబ్బ తినడం వలన సూర్యరశ్మికిరణాలు భూమి మీద నేరుగా పడటం వలన జీవరాశులకు మనుగడకు ఆటంకం కలుగుతుందని, ప్లాస్టిక్ కాలుష్యం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, శబ్ద కాలుష్యం వలన ప్రజలు అనేక రోగాలు బారిన పడుతున్నారని, ఈ రోజే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## చొప్పదండిలో ఘనంగా లోక్ సభ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



అక్షర విజేత,చొప్పదండి:
బిజెపి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో కరీంనగర్ లోక్సభ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బండి సంజయ్ కుమార్ రాష్ట్రంలోని అత్యంత ప్రజాదరణ ఉన్న నాయకుడని తెలంగాణలో బిజెపిని ఊరురా వాడవాడలా విస్తరింపజేయడంలో బండి సంజయ్ కుమార్ ఎనలేని కృషి జరిపారని అందుకే నేడు రాష్ట్రమంతా బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు.కరీంనగర్ గడ్డ పైన పివి నరసింహారావు ఏ విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి దేశ ప్రధాని అయ్యారో బండి సంజయ్ కుమార్ కూడా అలాగే విజయ శిఖరాల అధిరోహిస్తారని ఆయన ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, మంచికట్ల మల్లేష్, మొగిలి సారయ్య మంద శ్రీరామ్, గుండేటి శివకృష్ణ, చల్ల అనూష్,తాడురి శివకృష్ణ, తాడురి రామక్రిష్ణ,వడ్లురి సుధాకర్, జిట్ట కుమార్, మేడిచెలిమి చంద్రయ్య , అనుమాండ్ల రాజశేఖర్, ఏడవెల్లి రాజారాం, బొడిగే గంగరాజు,జగిరీ రాజేందర్, స్వర్గం కళ్యాణ్ , సాగర్,ఆదిత్య, ఆకాష్, రాజు, పవన్ , సుమన్ ,పొన్నాల అజయ్ గుండె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సహకార యూనియన్ చైర్ పర్సన్ గా మానాల మోహన్ రెడ్డి భాద్యతలు స్వీకరణ









తెలంగాణ సహకార యూనియన్ చైర్ పర్సన్ గా మానాల మోహన్ రెడ్డి భాద్యతలు స్వీకరణ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి గురువారం హైదరాబాద్ లోని సహకార యూనియన్ కార్యాలయంలో పూజలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా భాద్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బోధన్ ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,నిజామాబాద్ పార్లమెంటు బాధ్యులు జీవన్ రెడ్డి , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్,మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్,మాజీ ఎంపీ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,ప్రభుత్వ విప్ వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్,రూరల్ ఎంఎల్ఏ భూపతి రెడ్డి,ఏఐసీసీ అబ్జర్వర్ రోహిత్ చౌదరి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహీర్ బిన్ హందాన్, అగ్రో ఇండస్టిక్ చైర్మన్ కాసుల బాలరాజు,మార్క్ ఫెడ్ చైర్మన్ మర గంగారెడ్డి,గడుగు గంగాధర్,నాగేష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి,నిజామాబాద్ నగర అధ్యక్షులు కేశ వేణు,వడ్డేపల్లి సుభాష్ రెడ్డి,మాజీ డిసిసి అధ్యక్షుడు కొమురయ్య,బాల్కొండ ఇంచార్జ్ సునీల్ రెడ్డి,ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు వచ్చి మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టపడి పనిచేసిన వారిని గుర్తిస్తుందని, అందుకు మోహన్ రెడ్డి నిదర్శనం అని తెలిపారు. పార్టీ కష్టకాలంలో మోహన్ రెడ్డి పార్టీ జెండాను భుజాలపై మోస్తూ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకున్నారని,రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ గా నియమితులయ్యారు అనే ప్రక్రియలో తన వంతుగా పూర్తి మద్దతు తెలిపారని అన్నారు. మోహన్ రెడ్డి కి ఇంత గౌరవం దక్కింది అంటే అది ఆయన పడ్డ కష్టమని,పార్టీ కోసం పడ్డ కష్టమని, అదేవిధంగా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ఎల్లప్పుడూ మోహన్ రెడ్డి అండగా నిలబడ్డారని అన్నారు. ఈ సందర్భంగా సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ఇందుకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ పెద్దలు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, జీవన్ రెడ్డి ,మహేష్ కుమార్ గౌడ్ లకు పత్యేక ధన్యవాదాలు తెలిపారు.నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, నా మీద నమ్మకంతో సహకార రంగాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన వివిధ మండలల అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉస్మానియాలో జర్నలిస్టులపై దాడి అమానుషం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
ఉస్మానియాల జర్నలిస్టులపై దాడి అమానుషమని కాగజ్ నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు టీ సురేంద్రరావు అన్నారు. నిన్న రిపోర్టర్ పై పోలీసుల దాడికి నిరసనగా గురువారం కాగజ్ నగర్లోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో నల్ల బ్యాడ్జిలతో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేసారు. సీపీఎం, ఏమ్మార్పీఎస్ నాయకులు మద్దత్తు తెలుపుతూ. జర్నలిస్ట్ శ్రీ చరణ్ పై దాడిని ఖండించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## లిఫ్టింగ్ 76వ క్యాటగిరిలో బంగారు పతకాని సాధించిన

### తేజావత్ సుకన్య బాయి తల్లిదండ్రులు బంధుమిత్రుల బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం



అక్షరవిజేత,రాజేంద్రనగర్/శంషాబాద్ :
సౌత్ ఆఫ్రికాలో జరిగినఏసియా పవర్ లిఫ్టింగ్ ప్రపంచా, ఛాంపియన్ లో తేజావత్ సుకన్య బాయి గోల్డ్ మెడల్ సాధించారు. సౌత్ ఆఫ్రికా నుంచి శంషాబాద్ ఎయిర్పోర్ట్ చేరుకున్న సుకన్య బాయికి తల్లిదండ్రులు బంధుమిత్రుల బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికారు.సౌత్ ఆఫ్రికా లో వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచ ఛాంపియన్షిప్ పోటీలో 60 దేశాలు పాల్గొన్నాయని ఈనెల ఏడో తారీఖు సౌత్ ఆఫ్రికాలో జరిగిన ఏషియన్ సౌత్ ఆఫ్రికన్ పసిఫిక్ పవర్ లిఫ్టింగ్ 76వ క్యాటగిరిలో సుకన్య బంగారు పతకాని సాధించారు. భారతదేశం తరపున మరెన్నో బంగారు పథకాలను సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేయాలని ఆమె అన్నారు.తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పూర్తి సహాయ సహకారాలతో ఈ స్థాయి వరకు ఎదిగానంటూ మంత్రి కి సుకన్య కృతజ్ఞతలు తెలిపారు.రేపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బంధుమిత్రులతో కలుస్తానని అన్నారు.

## భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష




అక్షర విజేత,సంగారెడ్డి:
పట్టణంలో కొత్త బస్టాండ్ నటరాజ్ థియేటర్ వద్ద భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి గోదావరి అంజిరెడ్డి విచ్చేసి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోగా రైతులకు ఇస్తానన్న రెండు లక్షల రుణమాఫీని కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ రైతులను ముంచేస్తున్నారని రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీని బీసరత్తుగా ఇవ్వాలని లేని పక్షంలో రానున్న రోజులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని మరియు సంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ బ్యాంకుల ముందు రుణమాఫీ కోసం పంట పెట్టుబడి కోసం రుణాల కోసం అసిగిపోతున్నారని వెంటనే రుణాలను మాఫీచేసి రైతు లకు కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి కృష్ణారెడ్డి రాజిరెడ్డి శివకుమార్ చల్లా ప్రభాకర్ రెడ్డి మందుల నాగరాజ్ కసిని వాసు రాజు గౌడ్ విజయ్ కుమార్ పుల్లంగరి సురేందర్ మీనా గౌడ్ ద్వారకా రవి పాపయ్య సదానంద చారి బుర్ర ప్రవీణ్ యాదవ్ శ్రీనివాస్ సుధాకర్ లింగమూర్తి చరక లక్ష్మీ పవన్ తేజస్విని రాములు మరియు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.మందుల నాగరాజ్ కసిని వాసు రాజు గౌడ్ విజయ్ కుమార్ పుల్లంగరి సురేందర్ మీనా గౌడ్ ద్వారకా రవి పాపయ్య సదానంద చారి బుర్ర ప్రవీణ్ యాదవ్ శ్రీనివాస్ సుధాకర్ లింగమూర్తి చరక లక్ష్మీ పవన్ తేజస్విని రాములు మరియు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS

విజేత

శుక్రవారం జూలై 12,2024



## విధులు బహిష్కరించిన న్యాయవాదులు



అక్షర విజేత పరిగి

వికారాబాద్ జిల్లా పరిగి కోర్ట్ ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు %అ% శ్రీనివాస్ యాదవ్, మరియు జర్నల్ సెక్రెటరీ ఎం భక్త కుమార్ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు అందరూ కలిసి కోర్టు ఆవరణలో విధులను బహిష్కరించడం జరిగింది. సిద్దిపేట కోర్టుకు చెందిన న్యాయవాది ఎం రవికుమార్ సిద్దిపేట్ పోలీస్ స్టేషన్లో షూరిటీలు పార్సిన్ చేయబోతే అక్కడ ఉన్న ఏ, స్, ఐ ఐదు గంటల పాటు స్టేషన్లో కూర్చోబెట్టడం జరిగింది, న్యాయవాది ఇంతసేపు ఎందుకు కూర్చోబెట్టారు అని ప్రశ్నించగా న్యాయవాదిపై చేయి చేసుకొని , మొబైల్ ఫోన్ పగలగొట్టడం జరిగింది. ఈ ఘటనపై న్యాయవాదులు తీవ్రంగా ఖండించడం జరిగింది. అలాగే ఏ స్ ఐ పైన చర్యలు తీసుకోవాలని, అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ కి శుభాకాంక్షలు తెలిపిన కరాటే బురాని మాస్టర్ శ్రీకాంత్



అక్షర విజేత, దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ గా శివసేన రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు గురువారం సెక్రటరెట్ లో కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్, దుబ్బాక మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్బంగా విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు కరాటే శిక్షణ ఇస్తూ వారిలో క్రీడల పట్ల ఉత్సాహాన్ని నింపుతున్నా కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ నీ అభినందించారు. స్పోర్ట్స్ పరంగా కరాటే మాస్టర్ శ్రీకాంత్ కి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ హామీ ఇచ్చారు

## రాయికల్ ఎస్సైని మర్యాదపూర్వకంగా కలసిన బంజారా నాయకులు




అక్షర విజేత, రాయికల్:

రాయికల్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా బాధ్యత స్వీకరించిన ఎస్సై టి.అశోక్ ను మర్యాదపూర్వకంగా కలిసి సల్వా తో సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేసిన మండల బంజారా నాయకులు. కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాలవత్ సురేందర్ నాయక్, ఏ.ఐ.బి.ఎస్.ఎస్. జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ తిరుపతినాయక్, లంబాడీల ఐక్యవేదిక రాయికల్ మండలాధ్యక్షులు బానోతు రమేష్ నాయక్, బానోత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.నాయక్, ఏ.ఐ.బి.ఎస్.ఎస్. జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ తిరుపతినాయక్, లంబాడీల ఐక్యవేదిక రాయికల్ మండలాధ్యక్షులు బానోతు రమేష్ నాయక్, బానోత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం కోసం జనాభాను నియంత్రించండి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రజారోగ్యం కోసం జనాభాను నియంత్రించాల్సిన అవసరం ఉందని డిఎంహెచ్ఓ డాక్టర్ తుకారం రాథోడ్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని గురువారం నగరంలోని దుబ్బా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా స్థాయి అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని, కుటుంబ నియంత్రణ పాటిద్దాం, పెరుగుతున్న జనాభాను అరికడదాం లాంటి నినాదాలు చేస్తూ వీధుల గుండా ర్యాలీ ద్వారా కలెక్టరేట్లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం చేరుకొని అక్కడ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభానే ప్రజారోగ్యానికి అనర్ధమని, ప్రతి ఒక్కరూ జనాభా పెరుగుదల జరగకుండా చూసుకోవాలన్నారు. పెరుగుతున్న జనాభా వల్ల అనేక అనర్ధాలు జరగుతున్నాయని, ముఖ్యంగా వాతావరణ కాలుష్యం భూ కాలుష్యం, నీటి కాలుష్యం తో పాటు పోషకాహార లోపం, ఆహార ధాన్యాల కొరత, వ్యక్తిగత ఆరోగ్యం క్షీణించడం, సహజ వనరులను అదుపు లేకుండా ఉపయోగించడం, నిరుద్యోగ సమస్య, బీదరికం, జీవన శైలి వ్యాధులు మొదలగునవి సంభవిస్తాయని, అందువల్ల జనాభాను నియంత్రించి ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జనాభా దినోత్సవం జిల్లావ్యాప్తంగా ప్రతి పీఎస్సీ పరిధిలో డివిజన్ల వారీగా అధిక జనాభా పై కుటుంబ సంక్షేమ, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. రేపటి నుంచి జూలై 24 తారీకు వరకు సర్వీస్ డెలివరీ పార్ట్నెట్ను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా పురుషులకు శాశ్వత కుటుంబ నియంత్రణ కోసం ఎన్ ఎస్ వి శస్త్ర చికిత్స శిబిరాలను(వేసక్టమీ) ఏర్పాటు చేశామన్నారు. దానిలో భాగంగా 12 జూలైన ఆర్మూర్ సిఎస్సి నందు, 16 ,18,23 జూలై న డిచ్పల్లి సిఎస్సి నందు, జూలై20 న మోర్తాడ్ సిహెచ్సి నందు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని మూడు విభాగాల్లో లక్కీ డీప్ తీయడం జరిగింది, మొదటగా ఒక సంతానం కలిగి శాశ్వత కుటుంబాన్నియంత్రణ అవలంబించిన డి. పద్మ యుపిహెచ్సి గౌతమ్ నగర్, ఐ యు సి డి గత ఐదు సంవత్సరాల నుండి ఉపయోగిస్తున్న వారు పెద్ది మానస అస కొత్తూరు పిఎస్సి చౌటుపల్లి, అంతర తాత్కాలిక కుటుంబ నియంత్రణ ఇంజక్షన్ గత సంవత్సరం నుండి ఉపయోగిస్తున్న పానుగల్లి అనిత యుపిహెచ్సి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున నగదు పారితోషికం అందజేయడం జరిగింది. గత సంవత్సర కాలం నుండి కుటుంబ నియంత్రణ, సంక్షేమ కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు, మెమొంటోళ్లు అందజేయడం జరిగింది. అందులో భాగంగా మెడికల్ ఆఫీసర్ జక్రంపల్లి, ఉత్తమ గా డాక్టర్ రవీందర్, బెస్ట్ నర్సింగ్ అధికారి రాగిణి సిహెచ్ సి ఆర్మూర్, బెస్ట్ సూపర్వైజర్ గా సిహెచ్ దేవపాల పీహెచ్సీ మాక్లూర్, బెస్ట్ ఏఎన్ఎం గా కె అస్మ పిహెచ్సి సాలూర, బెస్ట ఆశగా మంగత యూపీహెచ్సీ సీతారాం నగర్, బెస్ట్ హెల్త్ అసిస్టెంట్ గా పండరి పిహెచ్సి ఎరుగట్ల. అదేవిధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన 11 మంది వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రమేష్, ఫ్యామిలీ ప్లానింగ్ సర్జన్ డాక్టర్ రవీందర్, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు, ఏపిడమాల జస్ట్ డాక్టర్ వెంకటేష్, టిబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంతోష్, డిప్యూటీ డెమో బి గంగాధర్, డి హెచ్ఈ గన్ పూర్ వెంకటేశ్వర్లు, డిపిహెచ్ఎన్ఓ స్వామి సులోచన, హెచ్ఈవోస్ నాగరాజు, సాయి వివిధ పట్టణ ఆరోగ్య కేంద్రాల నుండి విచ్చేసిన ఆశా కార్యకర్తలు ,ఏఎన్ఎంలు, వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

# మీడియా,పోలీస్ శాఖ సమన్వయంతో పని చేయాలి

### జర్నలిస్టు పూర్తి సహాయాసహకారాలు అందిస్తాం

### .ప్రజలకు,పోలీసులకు మధ్య వారధి మీడియా

### .ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్




అక్షరవిజేత మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో గురువారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలో లా అండ్ ఆర్డర్ సమస్యలు అసంఘిక కార్యకలాపాలు,గంజాయి,గుట్కాగుడుంబా,బెల్లం లాంటి అక్రమ రవాణా అరికట్టడం,రోడ్డు ప్రమాదల నివారణకు చర్యలు,మైనర్స్ రాష్ డ్రైవింగ్,నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం,గంజాయి మత్తులో యువత,భూ దందాలు,ఆందోళనలకు గురిచేసే రౌడీ షీటర్ల పై చర్యలు,లని పలు అంశాలపై చర్చించడం జరిగింది. మీడియా సహాయాసహకారాలతో ప్రజలలో అవగాహనా కల్గించి మార్పు తీసుకొని రావచ్చని ఎస్పీ అన్నారు. ప్రజలకు పోలీసులకు మధ్య వారధిగా మీడియా వ్యవస్థ పని చేయాలనీ అన్నారు. అలానే జిల్లా ఎస్పీ మీడియా నుండి కొన్ని సలహాలు,సూచనలు స్వీకరించారు. త్వరలోనే మీడియా పోలిస్ మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించాలని ఎస్పీ కోరారు. మీడియాతో స్నేహపూర్వ వాతావరణంలో సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు.

## చార్టెడ్ అకౌంటెంట్ గా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని అర్చన



అక్షర విజేత, రాయికల్:

రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన వ్యవసాయ దారుడు అంబల్ల రాజరెడ్డి–సులోచన దంపతుల కుమార్తె అంబల్ల అర్చన చార్టెడ్ అకౌంట్ (%జూ%) లో ఉత్తమశ్రేణి ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనబరిచింది. అర్చన చిన్నప్పటినుండే చదువులో చురుకుగా ఉంటూ విద్యలో రాణిస్తూ ఉండేది. రాయికల్ మండల కేంద్రంలోని కేరళ విద్యాలయంలో విద్యను ప్రారంభించి జగిత్యాల, కరీంనగర్ పట్టణాలలో ఇంటర్మీడియట్ చదివి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిన అర్చన కు డిగ్రీలో రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని నిజాం కాలేజీలో క్యాంపస్ సీటు వరించింది. తద్వారా డిగ్రీ పూర్తి చేసి 2016 వ సం:లో ఉస్మానియా పీజీ ఎంట్రన్స్ టెస్ట్ రాసి రాష్ట్రస్థాయిలో 34 వ ర్యాంక్ తో ఉస్మానియా క్యాంపస్ సీట్ కైవశం చేసుకొని, మాస్టర్ ఆఫ్ కామర్స్ లో ప్రథమ శ్రేణి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన అర్చన, పై చదువుల కొరకు ఐ.సి.ఏ.ఐ. ఇండియా ఇన్స్టిట్యూట్ లో అకౌంట్స్ విద్యను అభ్యసించి చార్టెడ్ అకౌంట్ కోర్సు ను పూర్తి చేసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. ఈ సందర్భంగా గ్రామ,జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అర్చన ను గ్రామస్తులు అభినందించారు.

## దుబ్బాక నియోజక వర్గ సమస్యలను త్వరలో పరిష్కరిస్తాము మంత్రి పొన్నం ప్రభాకర్



అక్షర విజేత, దుబ్బాక..

దుబ్బాక నియోజకవర్గం లో నెలకొని ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాదులో మంత్రి పొన్నం ప్రభాకర్ ను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం లో నెలకొని ఉన్న పలు సమస్యలను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లారు . ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపరచడానికి దుబ్బాక బస్ డిపో కు బస్సులను కేటాయించాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ దుబ్బాక బస్ డిపోలో నెలకొని ఉన్న సమస్యలను త్వరలో పరిష్కస్తామని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ దుబ్బాక బస్ డిపోలో నెలకొని ఉన్న సమస్యలను త్వరలో పరిష్కస్తామని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బురాని శ్రీకాంత్ గట్టు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారుదుబ్బాక బస్ డిపోలో నెలకొని ఉన్న సమస్యలను త్వరలో పరిష్కస్తామని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బురాని శ్రీకాంత్ గట్టు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం జూలై 12,2024

## దివ్యాంగులందరూ స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**వికలాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

## డి ఆర్డీఓ పిడి ఏ శ్రీనివాస్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

దివ్యాంగులందరూ స్వయం ఉపాధి తో ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్య%శీ% పెట్టుకొని వ్యాపారం చేయాలని, వికలాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా డిఆర్డిఒ పీడీ ఏ. శ్రీనివాస్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ అధ్వర్యంలో దివ్యాంగులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా లోని చిన్న, చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలైనటువంటి దివ్యాంగులను గుర్తించి,వారికి వారి ప్రతిభకు తగ్గట్టుగా వారు చేస్తున్న వ్యాపారాలను బలోపేతం చేస్తూ మెరుగైన జీవనోపాధిని పొందడానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. వికలాంగులకు ప్రభుత్వం గ్రూపులుగా ఏర్పాటుచేసి ఆర్థిక సాయం అందిస్తుందని అన్నారు. వికలాంగుల పింఛను పొందాలంటే సదరం సర్టిఫికెట్ తప్పకుండా అవసరమని అన్నారు. నిరంతరం సదరం సర్టిఫికెట్ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి అర్హులైన దివ్యాంగులకు 25 వేల ఆర్థిక సహాయాన్ని వస్తురూపకంగా అందించడానికి 35 మందికి సాంక్షన్ లెటర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి నిరుపేద దివ్యాంగుల్ని గుర్తించి వారికి ఆర్థిక సాయం అందించేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు పి ఎన్ శ్రీనివాస్ , క్లస్టర్ మేనేజర్ అరుణ్ ప్రసాద్ రెడ్డి,జిల్లా కో ఆర్డినేటర్ రామేశ్వర్ , మెప్మా పిడి రవికుమార్ ,జిఎం ఇండస్ట్రియల్ వినయ్ కుమార్, ఐకెపి డి పి ఎం నర్సింలు, ఐసిడిఎస్ ఎఫ్ఆర్ఓ వెంకటేష్, కమ్యూనిటీ మెంటర్స్ సంజీవరావు, శ్రీశైలం, యాదయ్య ,లబ్ధిదారులు అలవేలు, మాధవి ,సునీత, రవీందర్, మల్లేశం, భరత్ తదితరులు పాల్గొన్నారు .

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల, పాఠశాలల్లో విద్యార్థినిల పరిస్థితి అద్వానంగా మారింది.

**హాస్టల్ వద్ద కుక్కలు, ఎలుకలు స్వైర విహారం చేస్తున్న పట్టించుకోని అధికారులు.**

**దీంతో విద్యార్థుల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**



అక్షర విజేత.రామయంపేట

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల,పాఠశాలలో విద్యార్థుల పరిస్థితి అధ్వానంగా మారింది.హాస్టల్ వద్ద కుక్కలు ఎలుకలు స్వైర విహారం చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్లో నివాసం ఉంటున్న తొమ్మిదవ తరగతి చదువుతున్న 12 మంది విద్యార్థులకు ఎలుకలు కరిచినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.హాస్టల్ చుట్టూ పరిసరాలు కంపు కొడుతుండడంతో దోమలు సైరవిహారం చేస్తున్నాయని, హాస్టల్ పరిసరాల్లో కుక్కలు సంచరిస్తూ తమపై దాడి చేస్తున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిసరాలు పరిశుభ్రం చేయడంతో పాటు కుక్కలు ఎలుకలు లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



## వాడ బలిజ సేవా సంఘం మండల అధ్యక్షులుగా బొల్లె సునీల్

అక్షర విజేత వాజేడు

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గురువారం వాడ బలిజ సేవ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మండల కమిటీని ఎన్నుకున్నారు మండల అధ్యక్షులుగా బొల్లె సునీల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం వెంకటాపురం మండలం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వాడ బలిజ కులస్తులు

ఈ ప్రాంతంలో ఎదుర్కొన్నటువంటి సమస్యలు మరియు హక్కులపై మెమోరాండం సంబంధిత తాసిల్దార్ గారికి అందజేశారు మరియు వెంకటాపురం మండలం సీఐ బండారి కుమార్ సార్ ని కలిసి రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో సాల్వతో సత్కరించి సన్మానించారు

ఈ ప్రాంతంలో వాడ బలిజ కులస్తుల స్థితిగతులపై వివరించారు ఈ కార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవ సంఘం అధ్యక్షులు దర్ర దామోదర్, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గగ్గురి రమేష్ , వాజేడు మండల అధ్యక్షులు గార నాగార్జున, ఉపాధ్యక్షులు సుగంధపు సాంబశివరావు, కార్యదర్శి బోగట విజయ్ కుమార్, జిల్లా నాయకులు ఉప సర్పంచ్ బొల్లె మల్లికార్జున్, దేక్క శేఖర్, ఉపాధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు , బొల్లె సంటి , గార ఆదినారాయణ, దర్ర రవి, టౌన్ ప్రెసిడెంట్ శేషాద్రి, యూత్ ప్రెసిడెంట్ బొల్లె ముత్యాలరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వాదం సుధాకర్ , కోశాధికారి బొల్లె సారయ్య,అధికార ప్రతినిధి బాణారి సమ్మయ్య, ముఖ్య సలహాదారు ఎక్కబోయిన సీతయ్య గారు, జిల్లా కమిటీ సభ్యులు బద్ది ఆదినారాయణ, ఎరాల శ్రీరాములు, ఎర్రాల కన్నయ్య, రమేష్ సాంబశివరావు, పోతురాజు, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు





## నీరు లేక బోసిపోయిన కలువ...

**వెలవెల బోతున్న చెరువులు కుంటలు.**

**కాంగ్రెస్ వచ్చింది కరువు ను తెచ్చింది..**

**నీళ్లు విద్యుత్ కష్టాలు మొదలయ్యాయి**

**ఉదర మాటలతో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్**

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య.**

అక్షర విజేత గజ్వేల్ :

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కరువును తెచ్చిందని జగదేవపూర్ మండల బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో శ్రీ కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ నుంచి ప్రధాన కాలువ వద్ద విలేఖల సమావేశం నిర్వహించారు.

సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చి కరువును తెచ్చిందని సూచించారు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీళ్లు విద్యుత్ కష్టాలు మొదలయ్యాయని ఉదర మాటలతో అధికారాం లోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాలువల ద్వారా మీరు అందించకుండా 24 గంటల విద్యుత్ సరఫరా చేయకుండా ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతున్నారు. మండలంలోని 29 గ్రామాల్లో మొత్తం 42 చెరువు చెరువులు కుంటలు ఉన్నాయని తెలిపారు తిగుల్,రాయవరం గ్రామాల మధ్య నిర్మించిన రాచకట్ట జలాశయం ధర్మారం గ్రామంలో బోడబండ ప్రాజెక్టు ఉందని గత ఏడాది వర్షాలు పుష్కలంగా పడడంతో చెరువులు కుంటలు ప్రాజెక్టులు జలమాయం సంతరించుకున్నాయని తెలిపారు. ఆరుద్ర కార్తిలోనే నాట్లు వేసి పనులు ముమ్మరంగా కొనసాగాయని తెలిపారు. శ్రీ కొండపోచమ్మ రిజర్వాయర్ నుంచి ప్రధాన కాలువ ద్వారా నీరు రావడం తో అన్నదాతలు ఆ కాలువ లో మోటర్లు పెట్టి పంటలు పండించుకునే వారని తెలిపారు కానీ ఈరోజు కాంగ్రెస్ హయాంలో వర్షాలు లేక రిజర్వాయర్లో నీటి ఉన్నప్పటికీ కల్వదారా నీటి రాకపోవడంతో రైతన్నలు కన్నీరు అవుతున్నారని పద్దారు.

వంద రోజుల్లో ఆరు హామీలు నెరవేర్చమని హామీ ఇచ్చి మరిచారని మండిపడ్డారు. అదే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తొమ్మిది సంవత్సరాలు విపరీతమైన వర్షాలు పడి చెరువులు కుంటలు జలమయాయని పేర్కొన్నారు. ఉద్దర మాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్

ఉద్దెర హామీలిచ్చిందని, రైతు బంధు, రైతు రుణమాఫీ, వరి పంటకు బోనస్ ఏమైందని ప్రశ్నించారు. ఆరోగ్య లక్ష్మి కింద రూ. 10 లక్షల పథకం అమలు చేస్తే, రాష్ట్రంలో ఏ ఒక్కరికైనా రూ. 10 లక్షలు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహిళలకు రూ. 2500 ఇస్తామన్న మాట ఏమైందని, వృద్ధులకు డిసెంబరు నెల నుంచి రూ.4 వేల పెన్షన్ ఇస్తామని, నాలుగు నెలలైనా ఇప్పటికీ అమలు కాలేదన్నారు. ఎండాకాలం కరువులోనూ పంట పండుతుందంటే అది కాళేశ్వరం ప్రాజెక్టు, మాజీ సీఎం కేసీఆర్ కృషి వల్లేనని ఆయన పేర్కొన్నారు.





రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు నెలలతరబడి జీతాలు అందడంలేదని, వారికి వెంటనే వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీల్లో పారిశుధ్య నిర్వ హణ, ఇతర ముఖ్యమైన విధులు నిర్వహిస్తున్న 60వేల మందికి పైగా ఉద్యోగ, కార్మికులకు వేతనాలు రాకపోవడం ఇబ్బందిగా మారిందన్నారు.ఇలాగే కొనసాగితే తెలంగాణ రాష్ట్ర ప్రజలు రోడ్ల మిధికి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సదల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సదల కరుణాకర్,మహేష్,శేఖర్ తదితరులు ఉన్నారు.

## జీ తెలుగు న్యూస్ రిపోర్టర్ వీడియో గ్రాఫర్ లపై పోలీసుల దాడికి ఖండన

**ఖమ్మం జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున యూనియన్లకు అదితీతంగా నిరసన తెలిపిన జర్నలిస్టులు**

**జర్నలిస్ట్ పై దాడి చేసిన సిఐని సస్పెండ్ చేయాలని డిమాండ్**

**ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కి వినతి పత్రం అందించిన జర్నలిస్టులు**

అక్షర విజేత ఖమ్మం టౌన్ :-

. హైదరాబాద్ ఓయూలో జీ తెలుగు న్యూస్ రిపోర్టర్ మరియు వీడియో జర్నలిస్టులపై పోలీసుల దాడిని నిరసిస్తూ ఖమ్మంలో జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రం జడ్పీ హాల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన చేశారు సంఘాలకు అతీతంగా జర్నలిస్టులు తరలివచ్చి నిరసనలో పాల్గొన్నారు జర్నలిస్టులపై పోలీసుల దాడులు నశించాలని నినాదాలు చేశారు ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై పోలీసులు దాడి చేయడం సిగ్గుచేటని ఆయా సంఘాల నాయకులు తప్పు పట్టారు జీ తెలుగు న్యూస్ జర్నలిస్టులపై దాడి చేసిన సిఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ప్రజా పాలన అని ఓ పక్క పాలకులు చెబుతుండగా పోలీసుల వైఖరి ఇ %శీ%దుకు విరుద్ధంగా ఉందని ఇలాంటి చర్యల పట్ల పాలకులు కూడా స్పందించాలని కోరారు అనంతరం జర్నలిస్టులు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు కు వినతి పత్రం ఇచ్చారు దాడి ఘటనపై సిపి జర్నలిస్టులను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఉన్నత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్లు






ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్ కనకం సైదులు రాష్ట్ర నాయకులు వెంకట్రావు ఖదీర్ జిల్లా కమిటీ సభ్యులు సాగర్ నాగేందర్ రెడ్డి మురళి మహేందర్ శ్రీధర్ రవి కిరణ్ మొయినుద్దీన్ . టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి రజనీకాంత్ జగదీష్ శ్రీధర్ శర్మ ఉపేందర్ జానీ వీడియో గ్రాఫర్లు శ్రీను మహేష్ గణేశు ఉపేందర్ శరత్ మొదలగు వారు పాల్గొన్నారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
శుక్రవారం జూలై 12,2024
SUBSCRIBE ENABLE NOTIFICATION


# ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్.

అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మున్సిపల్ చైర్పర్సన్, కమిషనర్ ప్రజా సమస్యల ప్రజా ఏజెండాను ఏర్పాటు చేయడం కాకుండా సొంత ఎజెండాను జనరల్ బాడీ సమావేశాలలో అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా వద్ధూరి గంగరాజు 6వ వార్డు కౌన్సిలర్, జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మన్ అన్నారు.అలాగే వర్షాకాలం సంభవించి ఇన్ని రోజులు అవుతున్న కూడా ఇప్పటివరకు కూడా ఏలాంటి దోమల నివారణకు గాని పారిశుధ్యంపై గాని శ్రద్ధ వహించకపోవడం విడ్డురంగా ఉందని , పైసల రాబడి వచ్చే వాటి పైన మాత్రమే దృష్టి పెట్టి టాక్స్ ల రూపన ప్రజల్ని పీడిస్తూ వసూలు చేస్తున్న ప్రజాధనం ఏమవుతుందని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు అంతేకాకుండా గత ఎనిమిది నెలల కాలం నుండి ఎలక్షన్ సందర్భాన్ని పురస్కరించుకొని ఎలాంటి సాధరణ సమావేశం నిర్వహించకపోవడం సాధారణమైనప్పటికీ , పన్ను ల రూపేనా వచ్చిన ప్రజాధనం నిల్వ ఉండాలా? లేదా ఖర్చు చేసినట్లయితే దేనికి ఖర్చుపెట్టారు ఇంతవరకు లెక్కపద్దు లేదు. ఎవరికి వారే యమునా తీరే అన్న విధంగా ఈ సాధారణ సమావేశాలు ఉన్నాయని ప్రజా సమస్యల పైన పట్టించుకునేది లేదాని ఈ సందర్భంగా అన్నారు. సుమారు ఇప్పుడు ఆఫీస్ స్టాఫ్ 20 నుండి 30 మంది ఉన్నప్పటికీ ఎజెండా అంశాలు రూపొందించుటకు సభ్యులకు సంబంధం లేకుండానే, కౌన్సిల్ సభ్యుల యొక్క వినతిని స్వీకరించుటకు ఇక్కడ ఆస్కారమే లేదని మున్సిపల్ చైర్ పర్సన్ తన ఇష్టానికి మాత్రమే తన సొంత ఎజెండా రూపొందింపబడి ఇంప్లిమెంటేషన్ చేస్తున్నారని, నిజంగా కాపీని సభ్యులకు కాపీ కూడా ఇచ్చే పరిస్థితి లేదని, ఈ సందర్భంగా వారు అన్నారు ,ఏ ఒక్క మున్సిపల్ సమావేశం ప్రజా సమస్యలపై పోరాటం చేసి గెలిపించిన ప్రజలకు న్యాయం చేసే పరిస్థితులలో లేవని ఇంతటి నియంత మున్సిపల్ పరిపాలన చొప్పదండి మున్సిపాలిటీకి చెల్లిందని కనీసం సాధారణ సమావేశంలో గౌరవ సభ్యులకు నీళ్ల బాటిల్ ఇచ్చే దుస్థితిలో కూడా కౌన్సిల్ లేదని, ఈ సందర్భంగా వారు అన్నారు. జిల్లాలో డెంగ్యూ కేసులు విపరీతంగా పెరుగుతున్న మరియు శివారు ప్రాంతాలలో రోడ్లు సరిగా లేక మొరం పోయించే దుస్థితిలో కూడా మున్సిపాల్ వారు లేరని ఎన్నిసార్లు లిఖితపూర్వకంగా రాసి ఇచ్చిన పట్టించుకునే నాధుడే లేడని వారన్నారు. సెంట్రల్ లైటింగ్ పనులలో నాణ్యత లోపించి సరైన సూచికలు ఏర్పాటు చేయకపోవడం వలన జాగ్రత్తలు పాటించకపోవడం వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరిగినప్పటికీ ఇప్పటికీ కౌన్సిల్ సమావేశంలో కానీ చైర్పర్సన్ మున్సిపల్ అధికారులు కనీసం దానిపైన ఆలోచన చేయకపోవడం విడ్డూరంగా



ఉంది అని వారన్నారు

## జిల్లా కలెక్టర్ ను, జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీని కలిసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ ఆనంత్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కమాల్ రెడ్డి, ధరూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు, మల్లేశం, కిషోర్, అశోక్,ఎండి గౌసోద్దిన్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ అనుమతులు లేని ఇసుక టిప్పర్ల పట్టివేత

### అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఎస్సై మోహన్ రెడ్డి



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని హస్గుల్ ఇసుక క్వారీ నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బిచ్కుంద మండల కేంద్రం నుండి తరలిస్తున్న ఐదు ఇసుక టిప్పర్లను గ్రామస్తుల సమాచారం మేరకు ఎస్సై మోహన్ రెడ్డి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు




అక్షరవిజేత,జైనూర్ :
జిల్లా ఎస్పీ డివి.శ్రీనివాస్ రావు ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో అసిఫాబాద్ డివిజన్ పరిధిలో జైనూర్ లో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం హెడ్ కానిస్టేబుల్ సునీత మాట్లాడుతూ, మహిళలపై హింస ఈవ్టీజింగ్. సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడంకోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ ఫోన్ నంబర్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ మరియు సిబ్బంది షీ టీం సభ్యులు డబ్ల్యూహె సి సునీత, డబ్ల్యూ పి సి స్ రమాదేవి ,స్వప్న, సునీత , శ్రీలత లు పాల్గొన్నారు.

## కబ్జా చేసి ఇల్లు కట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి కే ఎల్ ఆర్

### దావూద్ ఖాన్ గూడ సర్వేనెంబర్ 2లో, 300 కుటుంబాలకు ఇల్లు కట్టుకోవడానికి పట్టాలిస్తాం మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపాలిటీ దావూద్ ఖాన్ గూడ దళితుల భూములను పరిశీలించి న కె ఎల్ ఆర్ కు భూమి గురించి పూర్తి వివరాలు గుడ్ల శ్రీనివాస్ వివరించి చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి మాట్లాడుతూ బడం గ్ పేట్ దావూద్ ఖాన్ గూడ సర్వే 02 భూమి ఇది దళితులకు చెందిన భూమి ఈక్కడి భూములు తాతల నుంచి దున్నుకొని బతుకుతున్నారు కావున మిగిలిన భూమి 300 కుటుంబ లకు పట్టాలు చేసి ఇస్తాము ఇల్లు కట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 500000/- లక్షల రూపాయలు ఇస్తాము ఈ భూమి దగ్గరకి ఏ అధికారి కూడా రారు అధికారులు మీరు కబ్జా లు చేసి కట్టిన ఇళ్ల పైన చర్యలు తీసుకోవాలి అని తెలిపారు దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అభయం ఇస్తున్నాము మీ జాగలు మీకే అని కేఎల్ఆర్ ధైర్యం ఇచ్చారు ఈ కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి , దేపా భాస్కర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పుట్టగాళ్ల జగన్, గోవర్ధన్ రెడ్డి, గట్టు బాలక్రిష్ణ, అమృత నాయుడు, అనిత, పద్మ, అరుణ, శ్రీరాములు, గుడ్ల శ్రీనివాస్ మహారాజ్, తదితరులు పాల్గొన్నారు. చిత్రం కుటుంబ సభ్యులు కర్రె రమేష్, కర్రె ఉమాకాంత్, కర్రె సురేష్ గుడ్ల రాములు, కర్రె ముత్యాలు, గుడ్ల మహేందర్, రొడ్డ ధనరాజ్, రొడ్డ యాదయ్య, పుట్టగాళ్ల జంగయ్య, కర్రె ముత్తయ్య, రొడ్డ సుధాకర్, పుట్టగాళ్ల మల్లేష్, పుట్టగాళ్ల మధు, పుట్టగాళ్ల రాజ్ కుమార్, గుడ్ల జ్ఞనేశ్వర్, గుడ్ల రాజు, రొడ్డ బిక్షపమ్మ, పుట్టగాళ్ల అండలు, రొడ్డ విజయ, రొడ్డ అనిత గుడ్ల రాధ, కర్రె అనిత, రొడ్డ కుమార్ ఇంకా వందలాది మంది చిత్రం కుటుంబ సభ్యులు ఉన్నారు, భూ బాధితులు చిత్రం కుటుంబ సభ్యులు,

## ఘనంగా అంతర్జాతీయ జనాభా దినోత్సవం




అక్షరవిజేత, శ్రీశైలంప్రాజెక్టు:
శ్రీశైలం మండలం సున్నిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ జనాభా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.యమ్. బుచ్చయ్య, మాట్లాడుతూ ప్రతి ఏటా జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది. కుటుంబ నియంత్రణ బాల్య వివాహాలు స్త్రీ, పురుషుల సమానత్వం మానవ హక్కులు వంటి వాటిపై విద్యార్థుల ద్వారా సమాజంలోని ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా? ఎమ్పద్మ, డా. వనాగిరెడ్డి, మహేశ్వరరెడ్డి, డా. రాజన్న,పూర్ణేశ్వరారెడ్డి, షాహీదా, శర్మ, కళ్యాణి మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

## ఘనంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టిన రోజు వేడుకలు



అక్షర విజేత గజ్వేల్ :
కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రం లో బీజేపీ మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మీడియా ముఖంగా మండల ముఖ్య నేతలు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్త నుంచి ఎదిగి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా మరియు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర రథసారథిగా భాధ్యతలు చేపట్టి తెలంగాణలో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకురావడం కొరకు కృషి చేసిన కాషాయ దళపతి బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆ భగవంతుడ్ని కోరుకుంటున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, ఎస్ సి మోర్చ జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, ఎస్ సి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నే శేకర్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం కృష్ణ, మండల బీజేపీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం౦ శివారెడ్డి రైతు రుణమాఫీ హర్షణీయం



అక్షర విజేత గజ్వేల్ :
ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శివరెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతు రుణమాఫీ ఆమోదం తెలపడం హర్షణీయం అని గత ప్రభుత్వం రైతులకు ఎలాంటి మేలు చేయలేదని కేవలం మాటలకే పరిమితం అయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశల వారీగా నెరవేరుస్తూ ప్రజాదరణ పొందుతూ పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు అలాగే ఇటీవల బి ఆర్ ఎస్ నాయకులు గజ్వేల్ కు వచ్చిన నిధులు కాంగ్రెస్ రాకుండా చేస్తుందని అనడం హాస్యాస్పదం అని అన్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో లో గజ్వేల్ నియోజక వర్గం అభివృద్ధి లో ముందుకు సాగుతుందని అన్నారు,కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవం దిశగా అడుగులు వేస్తుందని అన్నారు.

## అంగన్వాడి ఆయాకు వీడ్కోలు



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామం లో స్పెషల్ ఆఫీసర్ దుబెరా రాణి,తాజా మాజీ ఎంపిటిసి తుమ్మల లక్ష్మి నర్సమ్మ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అంగన్వాడి ఆయాగా విధులు నిర్వర్తిస్తున్న పుట్ట వెంకట నరసమ్మ ను శాలువాతో సత్కరించి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య మాట్లాడుతూ అంగన్వాడి ఆయా పుట్ట వెంకట నరసమ్మ పిల్లలను ఆప్యాయంగా చూసుకుంటూ పిల్లలకు ఎనలేని సేవ చేసిందని అన్నారు. పుట్ట నరసమ్మ పిల్లల తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆప్యాయంగా పిలుస్తూ పలకరిస్తూ ముచ్చటించేదని అన్నారు. తమ సేవలు ఉపాధ్యాయులు,పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు మరో మారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మంజుల నర్సింలు,సెక్రటరీ సత్యం, అంగన్వాడీ టీచర్ రాసాల లక్ష్మి, ఆశా వర్కర్ నవనీత,కవిత,ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, ముత్తయ్య,పుట్ట కిష్టయ్య,పుట్ట మహేష్,పర్వతలు,రాజేష్, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి లో ఘనంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు.



అక్షర విజేత: చిగురుమామిడి
కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రిగా ఎదిగిన బండి సంజయ్ పట్టుదల కార్యదీక్ష, సిద్ధాంతనిబద్ధత ప్రతి బిజెపి కార్యకర్తకు ఆదర్శమన్నారు. భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి గునుకుల మధుసూదన్ రెడ్డి, కోశాధికారి పన్యాల శ్రీధర్ రెడ్డి,సీనియర్ నాయకులు అచ్చ రవీందర్,కార్యదర్శి పడాల శ్రీనివాస్, విశ్వ కర్మ సెల్ అధ్యక్షులు సదా చారి, గందె చిరంజీవి, బూతు అధ్యక్షులు కూన ముత్తయ్య, నిమ్మ రమాకాంత్ రెడ్డి, పీరాల రవీందర్, పింగిలి రాంరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ ఎస్సైని మర్యాదపూర్వకంగా కలసిన బంజారా నాయకులు

**అక్షర విజేత, రాయికల్:**



రాయికల్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా బాధ్యత స్వీకరించిన ఎస్సై టి.అశోక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేసిన మండల బంజారా నాయకులు. కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాలవత్ సురేందర్ నాయక్, ఏ.ఐ.బి.ఎస్.ఎస్. జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ తిరుపతినాయక్, లంబాడీల ఐక్యవేదిక రాయికల్ మండలాధ్యక్షులు బానోతు రమేష్ నాయక్, బానోత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శక్తి కార్యక్రమాలపై అవగాహన సదస్సు




అక్షర విజేత సిద్దిపేట
మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలకు వృత్తి పరమైనది ఉండి అత్యున్నత స్థాయిలో చేరేందుకు పరిదిగల యూనిట్ ను ఎంపిక చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సూచించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో మహిళ శక్తి కార్యక్రమం పైన అవగాహన సదస్సు జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ - గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిపిఎం, ఎపిఎం, జిల్లా మరియు మండల మహిళ సమాఖ్య, బ్యాంకు అధికారులతో కార్యక్రమం జరిగింది.ముందుగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్య మహిళా శక్తి కార్యక్రమంలో యూనిట్స్ గురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.గ్రామీణ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినదే ఈ మహిళ శక్తి కార్యక్రమం.ఈ కార్యక్రమంలో రకరకాల యూనిట్లు కలవు. మీరు ఎంచుకున్న యూనిట్లు ఉపాధి మాత్రమే అనుకోకుండా పెద్ద స్థాయిలో యూనిట్ ని డెవలప్ చేసేవిధంగా ఉండాలి. యునిట్ ఎంపికలో అత్యంత పకడ్బందీగా ఆలోచన విధానం చేయ్యాలనే దృడ సంకల్పంతో మీరు తయారైతే రుణాలు మంజురు చెయ్యడానికి బ్యాంకు అధికారులు, అన్ని విధాల సహకరించడానికి జిల్లా యంత్రాంగం ఎప్పుడు మీ వెనకాలే ఉంటుంది.ముఖ్యంగా పాల ఉత్పత్తి - డైరీ ఫార్మ్, పౌల్ట్రీ - కోళ్ల పెంపకం లాంటివి వ్యవసాయ రంగం లో విస్తృత పరిది కలిగినవి. అలాగే జిల్లాకు వచ్చిన క్యాంటీన్లు, ఎంపిక చేసుకుని మంచి క్వాలిటీ తో మంచి మెయింటెనెన్స్ నడపగలిగితే దిన్నీ మించిన బిజినెస్ ఎక్కడ కుడా ఉండదు. ఫుడ్ బిజినెస్ లో రాణించాలంటే మహిళలు ఒక సముహంగా చేరి కష్టపడాల్సి ఉంటుంది. సోలార్ పవర్ కూడా చాలా స్కోప్ ఉంది. ఫ్రుట్ ప్రోసాసింగ్, మీ- సేవ లాంటివి ఇందులో ఉన్నాయి. మీ ఆలోచన విధానంకి మీ శ్రమ తోడైతే ఎదుగుదల సాదించే అవకాశం ఎంతగానో ఉంటది.బ్యాంక్ అదికారులు అన్ని విధాల సహకరించడానికి రెడిగా ఉన్నారు. మీరు యునిట్ ఎంపిక చెసుకోవడమే ఆలస్యం.మహిళలు ఆర్థికంగా ఎదుదల సాధిస్తే ఆ కుటుంబం తొ పాటు రాష్ట్రం దేశం ఎంతో అభివృద్ధి సాధిస్తుంది.
ఇప్పటి వరకు ఈ మహిళ శక్తి కార్యక్రమ ప్రక్రియ లో మన జిల్లా ముందు వరసలో ఉంది. అదే సంకల్పంతో యునిట్ గ్రౌండింగ్ చేసుకుని కష్టపడితే మహిళలకు ఉన్నత స్థాయిలో చెరుకుని జిల్లాను మంచి పేరు ప్రతిష్ఠ వస్తుందని తెలిపారు.
ఈ సమావేశంలో ఎల్ డి ఎం గిరిబాబు, ఎస్బిఐ యూబిఐ ఏపీజీవీబీ ఆర్ఎంలు అరుణ జ్యోతి, వికాస్, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ శానిటేషన్ పై దృష్టిపెట్టాలి

**ప్రతిరోజు ఉదయం వార్డుల్లో పర్యటించాలి**

**ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవాలి**

**కుక్కల దాడులు అరికట్టాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**సంగారెడ్డి పట్టణ శానిటేషన్ పరిస్థితి పై కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆగ్రహం.**

అక్షరవిజేత,సంగారెడ్డి:
జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో శానిటేషన్ పరిస్థితి పై జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం క్యాంపుకార్యాలయంలో మునిసిపల్ కమీషనర్ , జిల్లా పశు సంవర్ధక శాఖఅధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు, ప్రధాన కూడలల్లో, చర్చి సమీపంలోని వార్డులలో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోవడం పై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి పట్టణంలో శానిటేషన్ పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైందని అన్నారు మున్సిపల్ కమిషనర్ ఉదయమే వార్డులో పర్యటించాలన్నారు.వార్డులో పర్యటించి ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకోవాలి అన్నారు. తాగునీటి సమస్యలు ,పారిశుద్ధ సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. పారిశుద్ధ్య ఆటోలు పట్టణంలోని అన్ని వార్డులు కవర్ చేయాలని, ప్రతి వార్డుకు ఆటోలు తీరగాలన్నారు. ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త వేరుచేసి సేకరించాలన్నారు.ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధించాలని అధికారులు ఆదేశించారు.ఇంటింటికి తిరిగి చెత్త సేకరించాలి చెత్తను ఆటోలో వేయకుండా రోడ్లపై వేసేవారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు .దాబా హెూటల్స్, చికెన్ సెంటర్లు వేస్టేజిని రోడ్లపై పారేయకుండా చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు . అలా చెత్త వేసావారిని గుర్తించి ఐదు నుంచి పదివేల వరకు జరిమానా విధించాలని అన్నారు.పట్టణంలో కుక్కలు రెండోసారి బాలు నీపై దాడి జరగడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు ఇలాంటి సంఘటనలు మళ్లీ జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. కుక్కల పాపులేషన్ తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వీధి కుక్కలు ఎక్కువగా తిరిగే వార్డుల్లో వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో కుక్కల దాడులు అరికట్టాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు . మున్సిపాలిటీ వార్డులలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని , బ్లీచింగ్ ఆయిల్ బాల్స్ ఫాగింగ్ ఏర్పాట్లతో దోమల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.ఈ సమీక్షలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీంధర్ ప్రసాద్ , మునిసిపల్ కమిషనర్ ప్రసాద్ చవాన్ , శానిటరీ ఇన్స్పెక్టర్ లు , ఎన్ జి ఓ లు తదితరులు పాల్గొన్నారు .ఈ సమీక్షలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీంధర్ ప్రసాద్ , మునిసిపల్ కమిషనర్ ప్రసాద్ చవాన్ , శానిటరీ ఇన్స్పెక్టర్ లు , ఎన్ జి ఓ లు తదితరులు పాల్గొన్నారు .

## ప్రజాపాలన పేరుతో ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన కాంగ్రెస్ ప్రభుత్వం.




అక్షర విజేత: చిగురుమామిడి
త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ జెండా ఎగరవేసి చిగురుమామిడి మండలంలో పార్టీకి పునర్ వైభవాన్ని తీసుకువస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ధీమా వ్యక్తం చేశారు.గురువారం మండల కేంద్రంలోని ముసుకు రాజిరెడ్డి స్మారక భవన్ లో మండల కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలను గెలుచుకోవడానికి శక్తివంచన లేకుండా నాయకులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసిందే తప్ప ఇంతవరకు ఏం మేలు జరిగిందని ప్రశ్నించారు.రేషన్ కార్డులు,మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500,ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడు వస్తాయని ప్రశ్నించారు.దేశవ్యాప్తంగా బిజెపి ప్రభావం తగ్గిపోతుందన్నారు.దానికి నిదర్శనమే సొంతంగా ఎన్డీఏ దేశంలో అధికారంలోకి రాకపోవడమే అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,మండల నిర్మాణ బాధ్యులు అందె స్వామి,కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,సహాయ కార్యదర్శి అందె చిన్న స్వామి,జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ,ముద్రకొల రాజయ్య, మాజీ మండల కార్యదర్శి తేరాల సత్యనారాయణ,మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు రాకం ఆంజవ్వ,గ్రామ శాఖ కార్యదర్శులు ఎం. డి.ఉస్మాన్ పాషా, గందే కొమురయ్య,కాత మల్లయ్య, అనువోజు జనార్దన్,అందె సంపత్, నాయకులు బసంతం,అంజయ్య, రవి,తిరుపతి,సంపత్,వెంకట్ వీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికే డీఎస్సీ వాయిదా ఆందోళనలు.

**కాంగ్రెస్ మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్**



అక్షర విజేత: చిగురుమామిడి
డీఎస్సీ పరీక్ష వాయిదా ముసుగులో ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికే కృత్రిమ ఉద్యమాన్ని బిఆర్ఎస్ పార్టీ సృష్టించిందని మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ విమర్శించారు.గురువారం చిగురుమామిడి మండల కేంద్రంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.వారు మాట్లాడుతూ డీఎస్సీ వాయిదా ఆందోళనల వెనుక కొన్ని కోచింగ్ సెంటర్ల మాఫియా హస్తముందన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నోటిఫికేషన్లు వెయ్యక నిరుద్యోగ జీవితాలను చిన్నాభిన్నం చేసిందన్నారు.ప్రభుత్వం ఏర్పడగానే పరీక్షలకు నోటిఫికేషన్లతో పాటు 30 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.తమ ఉనికిని కాపాడుకోవడానికి నిరుద్యోగులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని బిఆర్ఎస్ చూస్తుందన్నారు.డీఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు.



అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం జూలై 12,2024

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ ను పట్టుకున్న పోలీసులు



అక్షర విజేత సిద్దిపేట
గురువారం రోజు ఉదయం తెల్లవారుజామున చిన్నకోడూరు గ్రామ శివారులో టీఎస్23టి-8658 పొద్దుల రాకేష్ టిప్పర్ డ్రైవర్, గొర్రె అంజయ్య టిప్పర్ ఓనర్ ఇరువురు కలిసి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది చిన్న కోడూరు పోలీసులు వెళ్లి పట్టుకున్నారు.చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## నవాబుపేట మండలంలో నకిలీ విత్తనాలు కలకలం..



అక్షర విజేత జడ్చర్ల..
మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలంలోని రుద్రారం గ్రామంలో ఒక రైతు కావలి పెంటయ్య నాలుగు ఎకరాలలో మొక్కజొన్న సాగు చేశారు. తాను వేసిన మొక్కజొన్న పంట మూలంగా నష్టం జరగడంతో నకిలీ విత్తనాల అమ్మకం బయటపడింది. రైతు ఇచ్చిన సమాచారం ప్రకారం లీడర్ -బయోగేనే సీడ్స్ పేరు గల మొక్కజొన్న విత్తనాలను నవాబుపేట మండల కేంద్రంలోని ఓ షాపులో కొనుగోలు చేశానని అన్నారు.తనకు ఉన్నటువంటి నాలుగు ఎకరాల పొలంలో సాగు చేయడం జరిగిందని పంట 90./.శాతం సగానికంటే ఎక్కువగా నష్టం రావడంతో ఆ రైతు విత్తనాలు కొనుగోలు చేసిన షాపు యజమానికి ఫోన్ చేసి పంట వేసిన పొలం దగ్గరకు రమ్మని చెప్పగా.. వారు వచ్చి, అగ్రికల్చర్ ఏవో,కృష్ణ కుమార్ మరియు గ్రామ పెద్దల సమక్షంలో పంటను పర్యవేక్షించారు. రైతు దేని వలన ఇలా నష్టం జరిగింది అని ప్రశ్నించగా.. భూమి లోపం వలనే ఇలా జరిగిందని సమాధానం ఇచ్చారు.నవాబుపేట మండలంలో సంబంధిత అధికారులు కుమ్మక్కై నకిలి విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు పలు గ్రామాలకు రైతులు గుసగుసలాడుతున్నారు.
అసలు భూమి లోపమా? లేదా విత్తనాల లోపమా? అని తెలిసి చెప్పడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కంపెనీ విత్తనాలను పలు మండలాలకు అమ్మకాలు జరిపామని వారు చెప్పారు. ఎక్కడా ఇలాంటి సమస్య ఎదుర్కొలేదని అనుమానంగా చెప్తూనే.. రైతుకు సమాధానం ఇచ్చారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు స్పందించి నిజానిజాలు తెలపాలని రైతులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి.! పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా.!!

అక్షర విజేత ,శివంపేట.



శివంపేట మండలం శబాష్ పల్లి గ్రామానికి చెందిన అయ్యగారి సునీత గారి గుండె ఆపరేషన్ కోసమై రూపాయలు 250000/- ల ఎల్ ఓ సి ని సునీత భర్తకు అయ్యగారి శ్రీకాంత్ కు అందజేసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రెడ్డి గారు.ఆపదలో ఆదుకున్న ఆవుల రాజిరెడ్డి గారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమములో పాల్గొన్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త మరియు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి, బండారి గంగాధర్, వారాల గణేష్ , ప్రశాంత్ నాగేష్ అయ్యగారి నర్సింలు ,అయ్యగారి యాదగిరి, జోడు సత్యనారాయణ, వినోద్, వానగారి వెంకటేష్ ,తదితరులు

## నార్కోటిక్ మత్తు పదార్థాలను పూర్తిగా అంతం చేసేలా స్పెషల్ డ్రైవ్

అక్షర విజేత సిద్దిపేట



జిల్లాలో గంజాయి, ఇతరత్రా నార్కోటిక్ మత్తు పదార్థాలను పూర్తిగా అంతం చేసేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా స్థాయి నార్కో- కో ఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల బారిన పడకుండా వాటిని ఉపయోగించడం, రవాణా, క్రయ విక్రయాలను పూర్తిగా నివారించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో డ్రగ్స్ నివారణకు సంబంధించిన విషయం మీద వ్యాసరచన, క్వీజ్ పోటిలను నిర్వహించి ప్రతి ఒక్క విద్యార్థి ఆ పోటిలలో పాల్గొని అందులో విజేతలుగా నిలిచిన మొదటి 3 విద్యార్థులకు నగదు బహుమతి అందజేయ్యాలి. అలాగే ప్రతి తరగతి వారిగా యాంటి డ్రగ్స్ కమిటిలను ఎర్పాటు చెయ్యాలి. ముఖ్యంగా బడికి రాని మరియు బడి మానేసినా పిల్లల వివరాలను సేకరించి డ్రగ్స్ బారిన పడకుండా పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని డిఈఓ కి తెలిపారు. జిల్లాలో ఇదివరకు డ్రగ్స్ రవాణా, క్రయవిక్రయాల జరిగిన ప్రాంతాలను హట్ స్పాట్ గా గుర్తించి తరచు తనిఖీ చెయ్యాలి.ఎక్కడైన రైతులు గంజాయి చెట్లను వ్యవసాయ క్షేత్రాలలో పెంచకుంకా క్షేత్ర స్థాయిలో ఎఓ, ఎఈఓ లు వారి రైతు వేదికలు, సభలో గంజాయి పెట్టినట్లయుతే కఠిన శిక్షకు గురౌతారని రైతులకు తెలిపాలని డిఎఓ కి తెలిపారు.జిల్లాలో బిహర్, యుపి ఇతర రాష్టాల నుండి రోజు వారి లేబర్ పనులు చెసే వారు డ్రగ్స్ రవాణా, వినియోగం జరగకుండా వారిపై నిఘా పెట్టాలి. లేబర్ డిపార్ట్మెంట్ నుండి లెబర్ విక్రయుంచకుండా మరియు రవాణా చెయ్యకుండా సమావేశాలు నిర్వహించాలి.జిల్లా కేంద్రంలో డ్రగ్స్ రిహబిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చెయ్యాలి. దీనికి సంబంధించిన స్థలాన్ని అన్వేషించాలని ఆర్డీఓ కి తెలిపారు. డ్రగ్స్ కి ఆడిక్ట్ అయున చిన్న, పెద్ద ఎవరైన దీని నుండి బయటికి వచ్చి మామూలు మనిషి అయ్యెలా మార్పు తేవడం ఈ సెంటర్ ఉద్దేశం.ఈ డ్రగ్స్ కి అడిక్షన్ అవ్వడం చాలా సులభం కాని దాని నుండి బయటికి రావడం అనేది చాలా కఠినమైనదిగా ప్రతి ఓక్కరు తెలుసుకోవాలి.అలాగే జిల్లాలోని కల్లు కాంపౌండ్, మెడికల్ షాప్ లలో మత్తు పదార్థాం అయున అల్ప్రాజోలం విక్రయుస్తున్నట్లు తెలుపుగా ఎక్సైజ్, పోలిస్ అధికారుల తరచు వాటిపై రైడ్స్ జరిపి ఎక్కడ ఎలాంటి విక్రయాలు జరగకుండా చూసుకోవాలి.కెజిబివి, రెసిడెన్షియల్ స్కూల్, మోడల్ స్కూల్, బయట కాని ఎక్కడైనా మత్తు చాక్లెట్, ఇతరత్రా పదార్థాల రూపంలో డ్రగ్స్ రవాణా జరిగితే ఎవ్వరైన వెంటనే టోల్ ఫ్రి నంబర్ లు 14446, 8712671111, 100 నంబర్ కి డయల్ చెసి కంప్లైంట్ చెయ్యాలి. ఈ నంబర్లు 24/7 ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి.జిల్లాలోని డ్రగ్స్ సెంటర్లపై తరచు రైడ్స్ నిర్వహించాలని డ్రగ్స్ అధికారులకు తెలిపారు.అన్ని శాఖల అదికారులు తరచు డ్రగ్స్ నివారణకు సంబంధించిన సదస్సు లు నిర్వహించాలి.ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ మల్లారెడ్డి, సిద్దిపేట గజ్వేల్ హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం బన్సీలాల్ రామ్మూర్తి, ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, టిజి-ఎన్ బి ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వినయ సుస్మి, వ్యవసాయ అధికారి మహేష్, టాస్క్ ఫోర్ సిఐ రమేష్,మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రై నిర్వహించిన పోలీస్ అధికారులు

**కమిషనరేట్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 7 గంటల వరకు వాహనాల తనిఖీలు**

**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 84 నమోదు చేయడం జరిగింది**

**వితౌట్ నెంబర్ ప్లేట్ ఉన్న వాహనాలపై 36 కేసులు నమోదు చేయడం జరిగింది**

అక్షర విజేత సిద్దిపేట




ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై మరియు ఇతర రహదారులపై ఈరోజు సాయంత్రం నుండి ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై 36 కేసులు నమోదు చేయడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 84 కేసులు నమోదు చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.వాహన తనిఖీలలో పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మారెడ్డి ఏఎస్ఐ ను జిల్లా హెడ్ క్వార్టర్ కు అటాచ్

అక్షర విజేత సిద్దిపేట
టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ పై విచారణకు ఆదేశించడం జరిగింది రవి అడ్వకేట్ పై దురుసుగా ప్రవర్తించాడని ఆరోపణలు వచ్చినందున టూ టౌన్ ఏఎస్ఐ ఉమారెడ్డి, సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి జిల్లా ఆఫీస్ హెడ్ క్వార్టర్ కు అటాచ్ చేయడం జరిగింది. మరియు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ పై ఆరోపణలు వచ్చినందున గజ్వేల్ ఏసిపి కే. పురుషోత్తం రెడ్డి ని విచారణ అధికారిగా నియమించడం జరిగిందని, విచారణ అనంతరం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అడిషనల్ డిసిపి యస్. మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## దర్గాల గ్రంథము గిలాప్ చెద్దరు పూల సమర్పించిన అలాయ్ దర్గా సేవకుడు షేక్ హాజీ బాబా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు



అక్షర విజేత మహేశ్వరం
14 వ సంవత్సర గ్రంథోత్సవము
హజరత్ సయ్యదిన హైదర్ అలీషా ఖాద్రి రహమతుల్లా అలయ్ మహేశ్వరం కేంద్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన పురాతనమైన దర్గా షరీఫ్ హజరత్ సయ్యదినా హైదర్ అలీషా ఖాదిరి రహమతుల్లా అలయ్, గ్రంథోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది దర్గాలో గ్రంథము గీలాఫ్ చెద్దారు పువ్వులు సమర్పించి హజరత్ సయ్యదిన హైదర్ అలీషా ఖాదిరి రామతుల్లా అలయ్ దర్గా సేవకుడు షేక్ హాజీ బాబా . ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్ .మహేశ్వరం మండల పిఏసిఎస్ మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సత్తార్ . మహేశ్వరం గ్రామ పెద్దలు మహమ్మద్ అయ్యుబ్ ఖాన్ . మహమ్మద్ మజీద్ ఖాన్ . షేక్ అహ్మద్, మహేశ్వర%శీ% ముస్లిం కమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మోసిన్ ఖాన్, సయ్యద్ బషారత్ అలీ చిన్న మసీదు ఇమామ్ సాబ్ సయ్యద్ అమీర్ అలీ . సయ్యద్ ఫరీద్ ఖాదిరి . మహమ్మద్ అశ్వక్ ఖాదిరి . మహేశ్వరం గ్రామ యువకులు మొహమ్మద్ అయుబ్. మహమ్మద్ సోహెల్. మహమ్మద్ రిజ్వాన్ మహమ్మద్ ఇబ్రహీం మహమ్మద్ ఫరీద్ ఖాన్ షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు

## మానవత్వాన్ని చాటిన సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు




అక్షర విజేత సిద్దిపేట
పొన్నాల గ్రామానికి చెందిన నర్సింలు వయస్సు 45 సంవత్సరాలు, ఫిట్స్ వచ్చి కొత్త బస్టాండ్ సమీపంలో రోడ్డుపై పడిపోగా రక్త గాయాలైనాయి అక్కడే విధులు నిర్వహిస్తున్న సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మరియు సిబ్బంది గమనించి వెంటనే ఆటోలో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చికిత్స చేయించి అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్ తో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వారు వచ్చిన తర్వాత అతనిని వారికి అప్పగించి మానవత్వాన్ని చాటిన సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సరియైన సమయంలో ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించినందుకు ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.




# హైదరాబాద్ చాయ్ టీ స్టాల్ ప్రారంభోత్సవం చేసిన

## మహేశ్వరం నియోజక వర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండల హెడ్ క్వార్టర్స్ లో విప్రో కంపెనీ వద్ద నూతనంగా నిర్మించిన సమృద్ధి అమూర్తుల్య హైదరాబాద్ చాయ్ టీ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్, రిబ్బన్ కట్ చేసి టీ స్టాల్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాజమాన్యానికి, ఇస్లావత్ రాజేష్,కి శు భాకాంక్షలు తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ ,సిరిగిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల సురేష్, మండలం బీజేవైఎం ప్రెసిడెంట్ శ్రవణ్, బస్వ రఘు గౌడ్, మెగావత్ రవి నాయక్, శివ ప్రకాష్ రెడ్డి ,రఘు గౌడ్,ఒగ్గు శ్రీశైలం, చింటూ పోతురాజు,సభావాత్ రవి నాయక్, యూత్ అధ్యక్షుడు జాటావత్ శంకర్ నాయక్, ఇస్లావత్ భాస్కర్ నాయక్, ఇస్లావత్ నరేందర్ నాయక్, శీను నాయక్, ఇస్లావత్ శ్రీకాంత్ నాయక్, విజయ్ పవర్ బిలియన్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ వినోద్ నాయక్ కుమార్, మహేష్ నాయక్, మోతే యాదయ్య ,దూసకంటి సాయినాథ్, వేదాంత, గణేష్, చింటూ, నవీన్, తదితరులు పాల్గొన్నారు..!

## టీజీఐఐసీ చైర్మన్ ప్రమాణస్వీకారం అభినందనలు



అక్షర విజేత సిద్దిపేట

నిర్మలా జగ్గారెడ్డి మరిన్ని ఉన్నత పదవుల్లో కొనసాగాలని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. హైదరాబాద్లో నిర్మలా జగ్గారెడ్డి టీజీఐఐసీ ఛైర్మన్ గా ప్రమాణస్వీకారం కార్యక్రమంలో అత్తు ఇమామ్ నిర్మలా జగ్గారెడ్డిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో సిద్ధిపేటలో నిర్మలా జగ్గారెడ్డి పర్యటించి పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.

## జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ, పాత్రికేయులకు అండగా ఉంటామని నిరసన తెలియజేసిన బి.ఆర్.ఎస్ నాయకులు

అక్షర విజేత, రాయికల్:



రాష్ట్ర రాజధాని హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయం లో జర్నలిస్టులపై పోలీసుల దాడిని ఖండిస్తూ జర్నలిస్టులకు అండగా ఉంటామని రాయికల్ పట్టణ కేంద్రంలో బి.ఆర్.ఎస్ నాయకులు పాత్రికేయులతో కలిసి నిరసన తెలియజేశారు. జర్నలిస్టులపై పోలీసుల దాడి నశించాలని నినాదాలు చేస్తూ ప్రజాసమస్యలను వెలికి తీస్తున్న రిపోర్టర్లపై యూనివర్సిటీలో పోలీసుల దాడి సిగ్గుచేటని బి.ఆర్.ఎస్ నాయకులన్నారు. ఈ సందర్భంగా మండల పాత్రికేయులు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తూ, ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధి గా ఉంటూమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజాపాలన' అని చెబుతున్న, పోలీసులు ఉస్మానియా యూనివర్సిటీలో వ్యవహరించిన తీరు అందుకు భిన్నంగా ఉందని, రాష్ట్ర పాలకులు ఇలాంటి చర్యల పట్ల స్పందించాల్సిన అవసరం ఉందన్నారు ఈ నిరసన కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో మనిషికి సెన్స్ అండ్ టెక్నాలజీ చాలా అవసరం ఎమ్మెల్యే జారె

అక్షర విజేత అశ్వారావుపేట



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రోగ్రాం ని వి కే డి వి ఎస్ రాజు జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో అశ్వారావుపేట శాసనసభ్యులు

జారె ఆదినారాయణ ద్వారా హైదరాబాద్ నుంచి అడోబ్ కంపెనీ వారి ఫ్లో బస్ ప్రోగ్రాం ని మండలంలోని అన్ని పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థినీ విద్యార్థుల కోసం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫ్లో బస్ ఫౌండర్ అండ్ సీఈవో మధులాష్ బాబు.అండ్ టీం సైన్స్ అండ్ టెక్నాలజీ గురించిన ఎంతో విలువైన సమాచారాన్ని విద్యార్థులకు అందించి వారి బస్సులో ఉన్నటువంటి వారు సొంతంగా క్రియేట్ చేసిన ఇన్నోవేషన్స్ తో విద్యార్థులకు అవగాహన కల్పించారు భవిష్యత్తు లో ప్రతి మనిషికి సైన్స్ అండ్ టెక్నాలజీ చాలా ముఖ్యమని, ఇప్పటిలా ముందున్న రోజులు ఉండవని ప్రతి దానికి సైన్స్ మీద ఆధారపడవలసిందేనని వారి ప్రయోగాల ద్వారా నిరూపించి విద్యార్థులకు చాలా అవగాహన కల్పించి ప్రతి ఒక్కరిని ఆలోచింపజేశారు.అలాగే ఈ కార్యక్రమంలో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే. ద్వారా మరియు సీఈవో మధులాష్ బాబు. టీం ద్వారా బహుమతులు అందించారు.

ఇంత చక్కటి కార్యక్రమాన్ని విద్యార్థుల కోసం అందించినందుకు ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు ఎమ్మెల్యేకి. ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు, అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే కి చదువుల పట్ల ఉన్న శ్రద్ధను పట్టుదలను వారు చేస్తున్న కార్యక్రమాలలో కనిపిస్తుందని వారి కష్టానికి అనుగుణంగా మేము కూడా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ. తన నియోజకవర్గానికి ఈ ఐదు సంవత్సరాలలో ఒక మంచి గుర్తింపు రావాలని తన నియోజకవర్గం నుంచే ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరడానికి కృషి చేస్తున్నానని ఇంకా మరెన్నో మంచి కార్యక్రమాలు ఎంత కష్టమైనా విద్యార్థుల కోసం అందిస్తానని తెలియజేసి ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఇక్కడికి వచ్చి నిర్వహించిన హైదరాబాద్ ఫ్లో బస్ టీం సభ్యులను అందరినీ అలాగే ప్రత్యేకంగా ఫ్లో బస్సు ఫౌండర్ %ు% సీఈఓ అయినటువంటి మదిలాస్ బాబు ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్. తమ్మ రాంబాబు. చిన్నంశెట్టి సత్యనారాయణ. ప్రిన్సిపాల్ శేషుబాబు. జూపల్లి ప్రమోద్. ఫణి. నవీన్. బాబి. నంద్రు రమేష్.మి%శీ%డా హరి. నార్లపాటి అశోక్ . నార్లపాటి రాములు.వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు %ు% విద్యాశాఖ అధికారులు,వివిధ శాఖల అధికారులు,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి సమయంలో స్నేహితులతో వేటకు వెళ్లిన విద్యార్థి మృతి

## రైతు పొలం చుట్టూ కంచె వేసిన విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన ఘటన

అక్షర విజేత తాండూరు



వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలంలోని నంద్యా నాయక్ తండాలో విషాదం చోటు చేసుకుంది అడవి జంతువుల నుంచి పొలానికి వేసిన సోలార్ విద్యుత్ కంచె విద్యార్థి పాలిట యమపాశమైంది పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం బషీరాబాద్ మండలంలోని నంద్యా నాయక్ తాండ గ్రామానికి చెందిన రాథోడ్ అవినాష్ అనే యువకుడు స్నేహి తులతో కలిసి కుందేళ్ళ వేట కోసం బుధవారం రాత్రి అడవికి బయలుదేరారు. అడవి పందుల నివారణ కోసం పొలంలో వేసిన విద్యుత్ కంచేకు రాథోడ్ అవినాష్ తగిలి కరెంట్ షాక్ తో మృతి చెందాడని బంధువులు ఆరోపిస్తున్నారు. దీంతో బంధువుల రోదనలతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.



# బోడ బాలయ్యను ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే



అక్షరవిజేత, దేవరకొండ

డిండి మండలంలోని కామేపల్లి గ్రామానికి చెందిన బోడ బాలయ్య యాదవ్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై హైదరాబాద్ లోని న మిక్స్ క్యూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని నేడు హైద్రాబాద్ లోని బిఎన్ రెడ్డి నుండీ మిక్స్ క్యూర్ ఆసుపత్రికి చేరుకోని బాధిత కుటుంబానికి పరామర్శించి,మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను ఆదేశించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, గోవర్ధన్ రావు, గెలువలయ్య, భరత్ కుమార్, శరత్ కుమార్, నాగరాజు, శంకర్, బోడ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# భక్తిరత్న పురస్కార గ్రహీతకు ఘన సన్మానం

## రామకోటి రామరాజును సన్మానించిన ఆర్యవైశ్య భక్త బృందం



అక్షర విజేత గజ్వేల్ :

జగదేవ్ పూర్ ఆర్యవైశ్య భక్త బృందం వారు గురువారం నాడు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కి భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం వచ్చిన శుభ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆర్యవైశ్య భక్త బృందం వారు మాట్లాడుతూ రామ నామమే ప్రాణమని నమ్మిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల వల్ల మా గ్రామానికి మొదటిసారిగా భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలు రావడం జరిగిందన్నారు. అదేవిధంగా ఒడ్లు ఓలిచి గోటి తలంబ్రాలు భద్రాచల సీతారాముల కళ్యాణానికి పంపించే అదృష్టం కలగడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ఇలాంటి భక్తి మార్గాన్ని లక్షల మంది భక్తులకు చూపించడం రామకోటి రామరాజుకే దక్కిందన్నారు. గత 25సంవత్సరాలనుండి చేస్తున్న ఆధ్యాత్మిక సేవ అమోగమన్నారు. భక్తిరత్న జాతీయ పురస్కారం రావడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చిగుళ్లపల్లి వెంకటేశం, మడిపడిగే రామకృష్ణ, పెద్ది శంకర్, కొండల్, చంద్రశేఖర్, హరినాథ్, సత్యపాల్, వీరయ్య భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# భవాని మాత సేవాలాల్ మహారాజ్ మందిరం ప్రారంభం యజ్ఞ పూజ వేడుకలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి

అక్షరవిజేత,కంగ్టి : నారాయణఖేడ్



నియోజకవర్గం కంగ్టి మండల దెగుల్ వాడి తండా గ్రామ%శీ%లో భవాని మాత సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ యజ్ఞపూజలో పాల్గొని మాత ఆశీస్సులు పొందిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శిఅలాగే పౌరదేవి ఆశ్రమం బావి పితాధిపతి ఆశీస్సులు పొంది వారి చేత సన్మానం పొందినరు.తండా ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు.వారితో మండలం సీనియర్ నాయకులు బసి రెడ్డి. రాహుల్ రెడ్డి. పరుశరామ్ రాథోడ్ మాజీ సర్పంచ్. లక్ష్మణ్ నాయక్. మారుతీ. సంతోష్. దేవిడ్.రాజు బాబు. అల్లభక్షి ప్రజాప్రతినిధులు .తదితరులు పాల్గొన్నారు.